# వందేమాతరం నిత్య నూతన గీతం




అక్షయ నవమి శుభ సందర్భంగా వెలిసిన గీతం వందేమాతరం దేశభక్తి భావన రగిలించె గీతం వందేమాతరం దేశస్వాతంత్ర సాధనకు నడుం కట్టి గొంతు విప్పిన వారందరికీ స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం. బంకింమ్ చంద్ర చటర్జీ కలం నుంచి జాలు వారిన అక్షర జ్ఞానం వందేమాతర గేయం భారతీయుడిగా పుట్టిన ప్రతివాడి గుండెల్లో పలికిన ఘీంకారమే వందేమాతర గేయం భారతమాత ముద్దుబిడ్డల భక్తిమంత్రం బ్రిటిష్ వారి గుండెల్లో సింహ స్వప్నమై నిలిచిన సమర నినాదమంత్రం మనమంతా ఐక్యమత్యంతో ఉండాలని కోరుకునే అమృత గీతం. భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపే మధుర గీతం. బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన గేయం వందేమాతరం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం.

**రచన:** మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం



**విజేత కృష్ణ :** సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సంఘీభావం తెలిపేందుకు బీజేపీ అధ్యక్షులు వెళ్ళడం నేరమా అని ప్రశ్నించారు బీజేపీని అణిచివేసే కుటిల ప్రయత్నం అధికార కాంగ్రెస్ చేస్తుందని అన్నారు బీజేపీ నేతలను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేసి,నిర్బంధించడం హేయమైన చర్యగా భావిస్తున్నాం కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యేకు మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు వెళ్తే రాష్ట్ర ప్రభుత్వానికి అంత ఉలికిపాటు ఎందుకు అని ప్రశ్నించారు పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో నిర్బంధపు పాలన రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారు తెలంగాణ ప్రజానీకం,కామారెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో బుద్ధి చెబుతారు అని వారు తెలిపారు

## మంచినీటి ఎద్దడిని నివారించేందుకె పైపు లైన్ లీకేజీ మరమ్మతు పనులు..

ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ గాదం శ్రీవాణి- రమేష్..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కల పల్లి గ్రామంలో పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను దగ్గరుండి గ్రామ పంచాయతీ సిబ్బందితో చేపిస్తున్న ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ గాదం శ్రీవాణి-రమేష్ వారు మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్న దృశ్య గ్రామ ప్రజలకు మంచినీటి ఎద్దడిని నివారించేందుకు శుభ్రమైన నీటిని అందించాలని మరియు గ్రామ అభివృద్ధి గురించి నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వం నుండి వచ్చే పలాలు తారతమ్యులు లేకుండా అందరికీ అందేలా కృషి చేస్తామని వారు అన్నారు.

## రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



**విజేత,సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ ప్రోగ్రామ్‌లో సిద్దిపేట లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాల్, ఆదేశాల మేరకు రాజీవ్ రహదారిపై ఉన్న పొన్నాల ఫ్లైఓవర్ సమీపంలో ఈ కార్యక్రమం. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ప్రయాణిస్తున్న వాహన చోదకులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా: ట్రాఫిక్ రూల్స్‌ను కచ్చితంగా పాటించడం లైన్ డిసిప్లిన్‌ను అనుసరించడం ప్రమాదకరమైన ఓవర్టేకింగ్‌ను నివారించడం హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం వేగ పరిమితులను గౌరవించడం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 50 సంవత్సరాల వయస్సు గల ఒక ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణించడం గమనించిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఆయనను అభినందించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని తెలిపారు. ప్రమాదాలను తగ్గించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్, మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పలువురు ప్రయాణికులు అభినందించారు. సిద్దిపేట పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ గౌరవించి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, ప్రమాదాలను జరగకుండా చూడాలని. ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలు

ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



**విజేత, సిద్దిపేట ప్రతినిధి:** పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ఆదివారం నుండి 28-02-2026 వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించబడనున్నాయి. ఈ కార్యక్రమాలు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో అమలు..ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల అమలు కఠినతరం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం.

**రోజు వారీ ముఖ్య కార్యక్రమాలు:**

క్రమశిక్షణ, ఓవర్‌టేకింగ్ పై అవగాహన, హెల్మెట్ తప్పనిసరి అమలు,సీట్ బెల్ట్ పై ప్రత్యేక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవింగ్ నిరోధక చర్యలు, భారీ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు,డిఫెన్సివ్ డ్రైవింగ్ పై శిక్షణ కార్యక్రమాలు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, పోలీసు శాఖకు సహకరించి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని. సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు.

# రాహుల్ జీ రాజ్యసభ సీటు బీసీలకే ఇవ్వండి

సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీనీ కాపాడుతుంది

పెద్దల సీటు..స్కాములు చేసే గద్దలకివ్వకండి

బీసీల విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోండి..లేదంటే

కాంగ్రెస్ అధోగతి పాలవడం ఖాయం




**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం నుండి మార్చి నెలలో భర్తీ జరిగే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి బీసీకి, ఇంకోటి ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని, కులాల గణాంకాల ఆధారంగా..జనాభా దామాషా ప్రకారం..ఎవరి వాటా వారికి దక్కాలన్న రాహుల్ గాంధీ యొక్క మాటలు దేశంలోని 90 కోట్ల మంది బహుజనులకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని, ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో కూడా మీ మాట అమలు జరిగితేనే దేశ ప్రజలంతా మిమ్మల్ని విశ్వసిస్తారని, ముఖ్యంగా మీరు అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు చేసే దిశగా ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నదని, సామాజిక న్యాయం అమలే దేశంలో కాంగ్రెస్ పార్టీని అగ్ర భాగాన నిలబెడుతుందని, ఈ వాస్తవాన్ని మీరు గ్రహిస్తారని ఆశిస్తున్నామన్నారు. ప్రస్తుతం మార్చి నెలలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలలో ఒకటి బీసీలకు, ఇంకొకటి ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాజ్యసభ సీటు బడుగులకు అస్తిత్వం అయితే..అగ్రకుల ధనవంతులకు అలంకారం లాంటిదని, పెద్దల సభకు పేదల అస్తిత్వం కోసం పోరాడే వారిని పంపించాలే కానీ, రాజ్యసభ సీటును అడ్డం పెట్టుకొని స్కాములు చేసే గద్దలకు అవకాశం ఇస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారన్నారు. అదే బడుగులకు రాజ్యసభ సీటు మీరు కేటాయిస్తే తెలంగాణలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్ లో అమలు చేయాలని పోరాడుతారన్నారు. మీరు అగ్రకుల ధనవంతులకు అవకాశం కల్పిస్తే రాజ్యసభ సీటుతో డిల్లీ పాలకులతో రాజీ పడి సొంత లాభం కోసం రాజ్యసభ సీటును వ్యాపారంగా మలుచుకుంటారన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుండి అగ్రకులాలకు వారి జనాభా దామాషా కంటే చట్టసభలలో 60 శాతం అధికంగా ప్రాతినిధ్యం పొందుతున్నారన్నారు. పార్లమెంటులో కూడా అగ్రకులాల వారే అత్యధికంగా 80 శాతం ఉన్నారని, మళ్ళీ ఇప్పుడు రాజ్యసభ సీట్లు అగ్రకులాలకు కేటాయిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. 90 శాతం ఉన్న బహుజనుల గొంతు చట్టసభల్లో వినిపించదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల కోసం సుదీర్ఘ కాలంగా జీవితాంతం పనిచేస్తున్న వారు అనేక మంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, అందులో అగ్రగన్యులుగా బీసీల పితామహుడుగా వి హనుమంతరావు, తెలంగాణ కోసం పార్లమెంట్ లో గళం విప్పి పోరాడిన మధుయాష్కి గౌడ్ లాంటి వాళ్ళు ముందు వరుసలో ఉన్నారని, ఇలాంటి వారికి మీరు రాజ్యసభ అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీల విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామని, లేదంటే అగ్రకుల ధనవంతులకు, వ్యాపారస్తులకు, అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అధోగతి పాలవక తప్పదని వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

# కన్నవారి ప్రేమకు కొలమానం



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ

డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ నగరంలోని ఒక పెద్ద శ్మశానవాటికలో మధ్యాహ్నం 3:00 అయ్యింది. అమెరికాలోని ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న రోహన్ ఫ్లైట్ దిగిన వెంటనే నేరుగా శ్మశానానికి వచ్చాడు. అతని తండ్రి సదాశివరావు రాత్రి మరణించారు. రోహన్ చేతిలో ఖరీదైన ల్యాప్‌టాప్ బ్యాగ్, కళ్లపై రేబాన్ గ్లాసులు. చెమటలు కారుస్తూ, తరచూ గడియారం చూస్తూ నిలబడ్డాడు. అక్కడ "మోక్ష ఈవెంట్ మేనేజ్‌మెంట్" అనే అంత్యక్రియల సేవల సంస్థకు చెందిన సుమిత్ ఉన్నాడు. అన్నీ సిద్ధం చేశాడు. మంట కట్టెలు పేర్చబడ్డాయి, పూజారి వచ్చాడు, సదాశివరావు శరీరాన్ని స్నానం చేయించి సిద్ధం చేశారు. రోహన్ వచ్చి తన తండ్రి ముఖాన్ని ఒకసారి చూశాడు. రెండు కన్నీళ్లు జారాయి.. అప్పుడు సుమిత్‌ను అడిగాడు.

**"మిస్టర్ సుమిత్, అన్నీ రెడీనా?**

నాకు సాయంత్రం 6 గంటలకు రిటర్న్ ఫ్లైట్ ఉంది. రేపు చాలా ముఖ్యమైన మీటింగ్ ఉంది. దయచేసి త్వరగా ముగించండి. సుమిత్ షాక్ అయ్యాడు. ఈ కొడుకును పెంచిన తండ్రికి మూడు గంటల సమయం కూడా దక్కదా? అతను మౌనంగా తల ఊపాడు. అంతక్రియలు జరిగాయి. రోహన్ చితికి నిప్పు పెట్టాడు. పొగ ఆకాశంలోకి ఎగిసింది. రోహన్ సుమిత్‌ను పక్కకు తీసుకెళ్లి చెక్‌బుక్ తీసాడు. "సుమిత్, థ్యాంక్స్. మంచి ఏర్పాట్లు చేశావు. ఎంత బిల్? 50,000నా 1,00,000నా ఎంత చెప్పు, ఇప్పుడే చెక్ రాస్తాను. నేను మళ్లీ రావడం కుదరదు. బూడిద నిమజ్జనం కూడా మీరు చూసుకోండి. సుమిత్ విచిత్రంగా నవ్వాడు. సర్, మీరు డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదు. మీ బిల్ ఇప్పటికే చెల్లించబడింది. రోహన్ ఆశ్చర్యపోయాడు. ఎవరూ చెల్లించారు నా మామయ్యా?

**సుమిత్ చెప్పాడు:**

"లేదు సర్. ఐదు సంవత్సరాల క్రితం మీ తండ్రి సదాశివరావు మా ఆఫీసుకు వచ్చారు. అప్పుడు ఆయన చాలా అనారోగ్యంగా ఉన్నారు. నడవడమే కష్టంగా ఉంది. అయన అడిగాడు 'మీ ప్యాకేజ్ ఏమిటి? నా కొడుకు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్నీ మీరు చూసుకుంటారా? మేము వివరాలు చెప్పాము. అదే రోజు ఆయన ముందస్తుగా 50,000 రూపాయలు చెల్లించారు. మరియు ఈ లేఖ ఇచ్చారు. 'నా కొడుకు వచ్చినప్పుడు ఇది అతనికి ఇవ్వండి. అతను రాకపోతే నా అంత్యక్రియలు మీరు చేయండి' అన్నారు. సుమిత్ ఆ లేఖను రోహన్‌కు ఇచ్చాడు. కంపిస్తున్న చేతులతో రోహన్ దాన్ని తెరిచాడు. తండ్రి వణుకుతున్న చేతిరాతలో ఇలా ఉంది: ప్రియమైన రోహన్, రోహి చిన్ను , నువ్వు చాలా బిజీగా ఉంటావని నాకు తెలుసు. అమెరికాలో ఊపిరి పీల్చుకోవడానికి కూడా సమయం ఉండదు. నా మరణ వార్త విన్నప్పుడు నీకు టెన్షన్ వస్తుందని తెలుసు.. లీవ్ దొరుకుతుందా టికెట్ దొరుకుతుందా మీటింగ్ ఏం అవుతుంది' ఇవే ప్రశ్నలు నిన్ను వేధిస్తాయి. చిన్ను , నీ సమయం, నీ కెరీర్ చాలా ముఖ్యం. నిన్ను ప్రపంచాన్ని జయించడానికి పెంచాను. ఒక ముసలివాడి మృతదేహం కోసం కష్టాలు, నష్టాలు పడొద్దు.. అందుకే నా మరణానికి కావాల్సిన ఏర్పాట్లు ముందే చేసుకున్నాను. ఏజెన్సీకి డబ్బు చెల్లించాను. వాళ్లు చూసుకుంటారు. నువ్వు వస్తే మంచిది. రాకపోయినా నేను కోపపడను.

**ఒకే ఒక్క అభ్యర్థన:**

చిన్నప్పుడు నిన్ను స్కూల్‌కు తీసుకెళ్తూ నేను నీ చేతిని ఎప్పుడూ వదల్లేదు. ఈ రోజు నువ్వు నా చితికి నిప్పు పెట్టేటప్పుడు నీ చెయ్యి వనక కూడదు. త్వరగా వెళ్ళు. నీ భార్య ఎదురు చూస్తోంది.

**ని నాన్న:** లేఖ చదివిన వెంటనే రోహన్ చేతిలోని చెక్‌బుక్ క్రింద మట్టిలో పడిపోయింది. చితి మంటలు వెలుగుతున్న, మోగుతున్న ఆ శ్మశానంలో, రోహన్ కెరీర్‌పై ఉన్న గర్వం, అహంకారం బూడిదైపోయాయి. అతను మోకాళ్లపై పడిపోయాడు. నాన్నా నన్ను క్షమించు నాన్నా. రోహన్ సుమిత్ కాళ్లను పట్టుకున్నాడు. సుమిత్, నాకు అమెరికాకు వెళ్లాలి అనిపించడం లేదు, నాకు నా నాన్నతో ఉండాలి నేను కోట్ల సంపాదించాను కానీ ఇప్పుడు భిక్షగాడిగా అయ్యాను. నా తండ్రి తన మరణ సమయానికీ నా మీటింగ్ గురించి ఆలోచించాడు నేను మాత్రం ఆయన అంత్యక్రియల ధరపై బేరసారాలు చేశాను? ఆ రోజు రోహన్ ఫ్లైట్ ఎక్కలేదు.. రాత్రంతా చితి ముందు కూర్చున్నాడు. ఎందుకంటే చివరకు అతనికి అర్థమైంది. ప్రీపెయిడ్" సిమ్ కార్డుకి ఉండొచ్చు, కానీ తండ్రి ప్రేమ ఎప్పుడూ ప్రీపెయిడ్ కాదు. తండ్రి ప్రేమ అనంతం దానికి ప్రపంచంలో ఎలాంటి కరెన్సీతో చెల్లించలేం. ప్రపంచంలో ఎంత పెద్దవాళ్లైనా ఎంత డబ్బు సంపాదించినా, మీ డైపర్లు మార్చిన తల్లిదండ్రులు తమ ప్రయాణం చివరలో మీ కోసం ఎదురు చూస్తున్నప్పుడు అసౌకర్యంగా అనిపించి దూరం కాకండి.ఏజెన్సీ అంత్యక్రియలు చేయగలదు.కానీ కన్నీళ్లు,అవి అవుట్ సోర్స్ చేయలేము.అవి రక్తం నుంచే రావాలి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# నకిలీ డాక్టర్ల దందాకు చెక్: కట్టుదిట్ట తనిఖీలతో ఆరోగ్య శాఖ ఉక్కుపాదం మోపాలి

(సి.హెచ్.ప్రతాప్)

హైదరాబాద్ నగరంలో ప్రజారోగ్యాన్ని పరిరక్షించే అత్యున్నత లక్ష్యంతో ఆరోగ్య శాఖ చేపట్టిన ప్రత్యేక తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారాయి. భాగ్యనగరంలోని వివిధ ప్రాంతాల్లో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న రెండు వందల ఇరవై నాలుగు ప్రైవేట్ వైద్యశాలలు, చిన్న తరహా చికిత్సా కేంద్రాలు, నర్సింగ్ హోమ్‌లు, రోగ నిర్ధారణ కేంద్రాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కఠినమైన నోటీసులు జారీ చేశారు. ముఖ్యంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిసర ప్రాంతాల్లో ఇరవై ఆరు వైద్య కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్నట్లు అధికారులు ప్రాథమిక తనిఖీల్లో గుర్తించారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకాధికారులతో సమావేశమై ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ విస్తృత తనిఖీలు జరిగాయి. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం అధికారిక నమోదు లేకుండా ఎటువంటి వైద్య సేవలు అందించడం చట్టరీత్యా నేరమని అధికారులు స్పష్టం చేశారు. ఈ తనిఖీల వల్ల నగరంలోని నకిలీ వైద్య కేంద్రాల నిర్వాహకులలో వణుకు మొదలైంది. ఆరోగ్య శాఖ తీసుకున్న ఈ సాహసోపేతమైన చర్యలు సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంలా నిలుస్తాయని మేధావులు ప్రశంసిస్తున్నారు. ఈ తనిఖీల్లో వెల్లడైన పచ్చి నిజాలు సామాన్య ప్రజలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. కనీస వైద్య విద్యార్హత లేని వ్యక్తులు కూడా తమ పేర్ల ముందు డాక్టర్ అని తప్పుడు బిరుదులు తగిలించుకుని ప్రజల ప్రాణాలతో యథేచ్ఛగా చెలగాటం ఆడుతున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు స్వయంగా గుర్తించారు. తక్కువ నాణ్యత కలిగిన మందులు, అనధికారిక చికిత్సా పద్ధతులతో అమాయక రోగులను మోసం చేస్తున్న ఇటువంటి కేంద్రాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు అందజేయడంతో పాటు యాభై వేల రూపాయల నుండి ఐదు లక్షల రూపాయల వరకు భారీ జరిమానాలు విధిస్తున్నారు. తెలంగాణ వైద్య మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ గుండగాని శ్రీనివాస్ ఈ తనిఖీలను స్వాగతించడమే కాకుండా వీటిని నిరంతరం కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వం నుండి అధికారిక నమోదు ప్రక్రియ పూర్తయ్యే వరకు అటువంటి క్లినిక్‌లను తక్షణమే మూసివేయాలని స్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయి. నిబంధనలను అతిక్రమించి వైద్యం చేసే వారి లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే అవకాశం కూడా ఉంది. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ధనార్జనే ధ్యేయంగా పనిచేసే వారిపై ఆరోగ్య శాఖ ఉక్కుపాదం మోపడం శుభపరిణామం. నకిలీ వైద్యులు ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను, నగరంలోని వివిధ మురికివాడల్లో నివసించే నిరుపేదలను తమ వ్యాపార ప్రయోజనాల కోసం లక్ష్యంగా చేసుకుంటున్నారు. చాలా తక్కువ ఖర్చుతో అత్యంత త్వరగా చికిత్స అందిస్తామనే నెపంతో వీరు అమాయక రోగులను తమ వైపు తిప్పుకుంటున్నారు. రోగానికి సంబంధించిన సరైన నిర్ధారణ చేయకుండానే అత్యంత ప్రమాదకరమైన మందులు, స్టెరాయిడ్లు కలిగిన ఇంజెక్షన్లు ఇవ్వడం వల్ల రోగులు తీవ్రమైన దుష్ప్రభావాలకు లోనవుతున్నారు. ఇది రోగులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులకు దారి తీస్తోంది. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, ఇతర విష జ్వరాలు వ్యాపించే సమయంలో ఈ నకిలీ వైద్యుల వల్ల ప్రజారోగ్యం గాలిలో దీపంలా మారుతోంది. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు వీరి మోసపూరిత చికిత్సలకు ప్రధాన బాధితులుగా మారుతున్నారు. రోగుల పరిస్థితి విషమించి వారు గుర్తింపు పొందిన ఆసుపత్రులకు చేరేలోపే ప్రాణాపాయం సంభవించడానికి ఈ అనధికారిక చికిత్సలే ప్రధాన కారణమవుతున్నాయి. కూలీలు, వలస కార్మికులు వీరి మాయమాటలను నమ్మి తమ కష్టార్జితాన్ని పోగొట్టుకోవడమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా నాశనం చేసుకుంటున్నారు. నకిలీ ధ్రువపత్రాలతో ప్రజలను నమ్మబలికే ఈ వ్యక్తులు ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక తనిఖీల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. అత్యవసర సమయాల్లో నూట ఎనిమిది వాహన సేవలను, నూట నాలుగు ఆరోగ్య సహాయ కేంద్రాన్ని మాత్రమే సంప్రదించాలని అధికారులు ప్రజలకు పదే పదే సూచిస్తున్నారు. ఇటువంటి తనిఖీలు నిరంతరంగా కొనసాగడం వల్ల సమాజంలోని పేద ప్రజల ప్రాణాలకు భరోసా లభిస్తుంది. నకిలీ వైద్య విధానాలను పూర్తిగా అరికట్టినప్పుడే నిజమైన వైద్య సేవలు అర్హులైన పేదలకు అందుతాయి. ప్రభుత్వం కేవలం తనిఖీలతో సరిపెట్టకుండా నిరంతర పర్యవేక్షణ పెంచాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. ప్రజలు కూడా కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆసుపత్రులలోనే చికిత్స తీసుకోవడం సురక్షితం. ప్రతి వైద్యుడు తన విద్యార్హతలకు సంబంధించిన పత్రాలను క్లినిక్ లో అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని కొత్త నిబంధనలను తీసుకువస్తున్నారు. ఈ చర్యలు వైద్య రంగంలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలను నగరమంతా విస్తరించాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆరోగ్య శాఖ హెచ్చరించింది. ప్రభుత్వం ఈ చర్యల ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజలకు నాణ్యమైన చికిత్సను అందించడానికి కృషి చేస్తోంది. నిస్వార్థంగా సేవలందించే నిజమైన వైద్యులకు గౌరవం పెంచేలా ఆరోగ్య శాఖ చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం ఎంతో అభినందనీయం

# కమనీయం,రమనీయం అంగరంగ వైభవోపేతంగా"శ్రీ లక్ష్మీనరసింహస్వామి"కళ్యాణ మహోత్సవం







**విజేత,రాయికల్:** "ఉగ్రంవీరం మహావిష్ణుం! జ్వలంతంసర్వతోముఖం! నృసింహంభీషణంభద్రం! మృత్యోర్ మృత్యుం నమామ్యహం!" కోరిన కోర్కెలు నెరవేస్తూ ఎల్లవేళల అనుగ్రహిస్తున్న స్వామిని హృదయాంతరాలలో నింపుకొని,అనునిత్యం ఆరాధిస్తూ కొలుస్తున్న నక్కలగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆదివారం రోజున అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో నక్కలగుట్టపై కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ మహోత్సవ ఘట్టమును వేములవాడ దేవస్థాన వేద పండితులు మురుగంటి గిరిధర చార్యులు,రామకృష్ణ ల వైదిక నిర్వహణలో పండిత బృందం ఆధ్వర్యంలో ఆలయఅర్చకులు వెంకటకృష్ణ, వెంకటరమణలు కళ్యాణమండప వేదికపై ఆలయ ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి కళ్యాణపీఠంపై ఆసీనులను చేసిన తదుపరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం భక్తులు జై శ్రీమన్నారాయణ! జై జై శ్రీమన్నారాయణ!శ్రీ లక్ష్మీనరసింహస్వామిగోవిందా! శ్రీ లక్ష్మీనరసింహ స్వామిగోవిందా! అంటూ భక్తితోస్మరణ చేస్తుండగా, పండితులుశాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛారణలతో స్వామివారి కళ్యాణాన్ని గ్రామ ఉపసర్పంచ్ సంజీవ చారి దంపతుల చేతుల మీదుగా కమనీయంగా, రమనీయమైన కన్నులపండుగగా జరిపించారు. అనంతరం భక్తులుమ్రొక్కులు, ఓడిబియ్యం,ఫలపుష్పాలను సమర్పించారు. ఆలయ అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందిస్తూ ఆశీర్వచనాలు చేశారు. దాతల సహకారంతో ఆలయ కమిటీనిర్వహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టి స్వామి వారి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జి భోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రంభావన ఉపసర్పంచ్ మూగలసంజీవ చారి,పాలకమండలి (వార్డు సభ్యులు),మాజీ సర్పంచ్ జె.చంద్రశేఖర్,ఆలయ నిర్వహణ కమిటీ, యువజన సంఘ సభ్యులు, తదితరులు మరియుమండల నలుమూలలనుంచి వచ్చిన భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోషా మాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అదుపులోకి తీసుకున్న మెదక్ పోలీసులు



## పెద్ద శంకరంపేట్ లో ఉద్రిక్తత -- బీజేపీ, హిందూ సంఘాల నిరసన

**విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ బాన్సువాడలో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా వెళ్తున్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్‌ను మెదక్ జిల్లా పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మెదక్ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట సమీపంలోని కింగ్స్ 9 రెస్టారెంట్ వద్ద ఉదయం సుమారు 10.30 గంటల ప్రాంతంలో ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మండల బీజేపీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ నేతృత్వంలో బీజేపీ, హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ఎమ్మెల్యేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై నిరసన





కొనసాగించారు. నిరసన సందర్భంగా హైదరాబాదు నుంచి పిట్లం--బిచ్కుంద వైపు వెళ్తున్న బస్సును ఆపివేయడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకారులు బస్సు అద్దంపై చేతితో గుద్దడంతో స్వల్పంగా పగుళ్లు ఏర్పడ్డాయి. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్తుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు. కార్యకర్తలను కలిసి కరచాలనం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పోచయ్య తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవుని గుడిలోకి వెళ్ళినందుకు సహించక దళిత,బలహీన వర్గాల మహిళా పై పెత్తందార్లదాడి

### ఆదాడిలో రెండు నెలల పసిపాప మరణం.

### ఈ దాడికి కారకులైన పెత్తందారులందరి పై అత్యానేరం కేసు పెట్టాలి.

### పైళ్ళ ఆశయ్య రాష్ట్ర కమిటీసభ్యులు

### సిపిఎం కోటపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పెత్తందారుల దిష్టిబొమ్మ దగ్ధ

**విజేత చెన్నూరు :** కోటపల్లి మండలం లోని సర్వాయిపేట గ్రామ చౌరస్తాలో ఈరోజు పెత్తందారుల దిష్టిబోమ్మ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య హాజరై మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా, తాడూరు మండలం కమ్మెర గ్రామంలో మూడు రోజుల కిందట 18 -2-26 తేదీన శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, కీర్తన అనే బలహీన వర్గాల కుటుంబం , మల్లికార్జునస్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని,గ్రామ సర్పంచి అగ్రకుల పెత్తందారులు, కీర్తన కుటుంబంపై దుర్భాషలాడుతూ, విచక్షణ రహితంగా దాడి చేసి, అసభ్య పదజాలం తో దూషించడం, రెండు నెలలు నిండిన పసిపాపన్ని నిర్ధాక్షణంగా, కిరాతకంగా తన్ని, పాపని చంపడం దురహంకారం. అగ్రకుల పెత్తందారులు ప్రజా ప్రతినిధి అనే వ్యామోహంలో అత్యంత వెనుకబడిన బిడ్డలపైన దాడులు చేస్తూ, పసిబిడ్డల ప్రాణాలు తీయడం దురహంకరాని, సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. పసిబిడ్డ చావుకు కారణమైన అగ్రకుల పెత్తందారుల పైన హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. బాధితులకు భద్రత కల్పించి నష్టపరిహారంతో పాటు వారికి వైద్యానికి అయ్యే ఖర్చు నిందితులు భరించాలి. ప్రజా పాలన అని చెప్పే ముఖ్యమంత్రి సొంత ఇలాకాలో అత్యంత వెనుకబడిన దళిత , బలహీనవర్గాల బిడ్డలపై అరాచకంగా దాడులు చేస్తూ, పసిబిడ్డల ప్రాణాలు తీస్తున్న పాలకులకు కనబడటం లేదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్మ పున్న, మండల కార్యదర్శి కావేరి రవి, టీఏజిఎస్ జిల్లా అధ్యక్షులు భాగాల రాజన్న, ఋూరజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, మడే మదనయ్య, జూముడి కుమార్, కుమ్మరి ఎల్లక్క, తలండి ముత్తయ్య, తలండి మల్లేష్, సమ్మయ్య, దుర్గం సునీత, లస్మక్క, రమేష్, మడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు -టి జి ఈ -హైట్స్ సముదాయంలో భాగస్వామ్యం కావాలి



ఏలూరి శ్రీనివాసరావు టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు.

**విజేత ఖమ్మం :** ఖమ్మం పోలేపల్లి లోని టీజీ ఈ హైట్స్ లో ఉద్యోగులు సమావేశం టీజీవో హౌస్ బిల్లింగ్ సొసైటీ తరపున నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజిఈజేఏసీ సెక్రెటరీ జనరల్ హాజరయ్యారు. ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీజీ ఈ హైట్స్ వర్క్ పురోగతిని సమీక్షించారు పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని మార్చి 15వ తారీకు వరకు నాలుగు టవర్స్ లోని సెల్లార్ లో పార్కింగ్ పనులు పూర్తి అవుతాయని మరియు నాలుగు టవర్స్ కి పెయింటింగ్ రిపేర్ వర్కులు పూర్తి అవుతున్నాయని ఇంటర్నల్ రోడ్స్ వర్క్ నడుస్తుందని , ఇప్పటివరకు ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి బ్యాంకు లోన్ శాంక్షన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రొసీజర్ ను కంప్లీట్ చేస్తున్నామని దీనికి సహకరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగుల గేటెడ్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని కోరారు. మార్చ్ 15వ తారీఖున జరిగే ఉద్యోగ సమ్మేళనాన్ని హౌస్ బిల్లింగ్ సొసైటీ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సకల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి శ్రీనివాసరావు ని ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెడ్ ఎస్ జైపాల్, టీజీవో మాజీ



జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ఎస్బిఐ కవరాజు నగర్ బ్రాంచ్ మేనేజర్ కట్టుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ టి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం గోపి, మాధవరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రుక్మారావు, నెల్లూరు నాగేశ్వరరావు, విజయ, టీఎన్జీవో జిల్లా నాయకులు కోణార్, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, టీజీవో కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, సతీష్ వేణు మనోహర్ రావు, టీజీవో కొత్తగూడెం జిల్లా బాధ్యులు మహేష్, దస్రు, రవి కిరణ్, గుంటుపల్లి వేణుగోపాల్ రావు, దేవేందర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, మరియు హౌస్ బిల్లింగ్ సొసైటీ సభ్యులు గెజిటెడ్ అధికారులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పొగరుబోతు ట్రంప్‌కు అడ్డుకట్ట వేసే శక్తి ఎవరికి లేదా!?



పొగరుబోతు ట్రంప్‌కు అడ్డుకట్ట వేసే శక్తి ఎవరికి లేదా!?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న బెదిరింపులు, చేస్తున్న పోకిరితనం చూస్తుంటే ఒక ప్రశ్న మాత్రం మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. ఈ పొగరుబోతును నిలువరించే శక్తి ఈ భూమి మీద ఎవరికీ లేదా? ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ, ఆయన కుమారుడిని చంపడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాడు . వెనిజులా విషయంలో చేసినట్లే ఇరాన్తోనూ తన ఇష్టారాజ్యం నెరపాలని చూస్తున్నాడు. తాను చెప్పిన ధరకు, తాను చెప్పిన దేశానికే చమురు ఎగుమతి చేయాలని సార్వభౌమ దేశాలను బెదిరిస్తున్నాడు. తన దేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తులనే 'మూర్ఖులు', 'కుక్కలు' అని దూషించే సంస్కారం ఆయనది . అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలను ఆయన ఏమాత్రం లెక్కచేయడం లేదు. ఇలాంటి వ్యక్తి ప్రపంచ శాంతికి, ప్రజాస్వామ్య విలువలకు ఎంతటి ముప్పో చెప్పక్కర్లేదు. ట్రంప్ ప్రతిష్ట అమెరికా ప్రజల్లో దినదిన గండంగా పడిపోతోంది. క్విన్నిపియాక్ యూనివర్సిటీ సర్వే ప్రకారం ఫిబ్రవరి 2026 నాటికి ఆయన ఆమోదం కేవలం 37 శాతానికి పడిపోయింది . సంప్రదాయవాద వర్గాలకు దగ్గరగా ఉండే రాస్ముసెన్ పోల్ కూడా 41 శాతం నమోదు చేసింది -- ఇది ఆయన రెండో టర్మ్ లో ఇది అత్యల్పం . ఏపీ-ఎన్ఓఆర్సీ సర్వేలో 36 శాతం మాత్రమే ఆమోదం, 62 శాతం అసమ్మతి నమోదైంది . 88 ఏళ్లుగా అధ్యక్షుల ఆమోదం ట్రాక్ చేస్తున్న గాలప్ సంస్థ కూడా తమ సర్వేలు నిలిపివేసింది. ట్రంప్ 37 శాతంతో దిగజారిన సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆర్థిక వ్యవస్థ, ఇమిగ్రేషన్, విదేశాంగ విధానం మొదలలైన ప్రతి అంశంలోనూ ఆమోదం పడిపోయింది. టారిఫ్ లు, వాణిజ్య విధానాలపై ఆమోదం 39 శాతానికి చేరింది . అంతర్జాతీయంగా కూడా ట్రంప్ విధానాలకు వ్యతిరేకత పెరుగుతోంది. వాషింగ్టన్‌లో యుక్రెయిన్ యుద్ధ వార్షికోత్సవం సందర్భంగా వందలాది మంది నిరసన ప్రదర్శనలు చేశారు, రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు . అనేక దేశాల్లో ఆయన విధానాలకు వ్యతిరేకంగా ధర్నాలు జరిగాయి. ఐరాస సెక్రటరీ జనరల్ కూడా అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యం ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు . ఇన్ని వ్యతిరేకతల మధ్యా ట్రంప్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేదు. అమెరికా సుప్రీంకోర్టు ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. 1970ల చైతన్య చట్టం కింద విధించిన సుంకాలు అధికార పరిధి దాటినవని, చట్టవిరుద్ధమని 6-3 తీర్పులో ప్రకటించింది . చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్ నేతృత్వంలోని మెజారిటీ ఈ నిర్ణయం తీసుకుంది. కానీ ట్రంప్ దీన్ని ధిక్కరించాడు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన మరుసటి రోజే సెక్షన్ 122 పేరుతో 10 శాతం కొత్త సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించాడు . మర్నాడు దాన్ని 15 శాతానికి పెంచేశాడు . తన వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులను ముఖ్యంగా తాను నియమించిన నీల్ గోర్సచ్, ఎమీ కోనీ బారెట్‌ను కూడా "అవమానకరం", "తమ కుటుంబాలకు సిగ్గు", "విదేశీ ప్రయోజనాలకు లొంగిన మూర్ఖులు" అంటూ దూషించాడు . సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, ట్రంప్ వసూలు చేసిన అదనపు టారిఫ్‌లను ఆయా దేశాలకు తిరిగి చెల్లించాలి. కానీ ట్రంప్ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ నిధుల వాపసు కోసం కంపెనీలు దాఖలు చేసిన కేసులపై దీర్ఘకాలిక న్యాయ పోరాటాలు జరగనున్నాయి . ఇప్పటివరకు ఎలాంటి వాపసు ప్రక్రియ ప్రారంభం కాలేదు. కోర్టు తీర్పు ధిక్కారానికి ట్రంప్‌ను పోలీసులు బంధించలేదు. అమెరికాలో అధ్యక్షుడిని బంధించడం చట్టపరంగా, రాజకీయంగా చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఇది అప్పీచ్‌మెంట్ (ఇంపీచ్‌మెంట్) ద్వారా మాత్రమే సాధ్యం. కానీ ఇతర కేసుల్లో మాత్రం న్యాయమూర్తులు ట్రంప్‌ను హెచ్చరించిన సందర్భాలు ఉన్నాయి. హష్ మనీ కేసులో న్యాయమూర్తి జువాన్ మెర్చన్ మాట్లాడుతూ, గ్యాగ్ ఆర్డర్ ఉల్లంఘించడం కొనసాగితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు . మిన్నసోటాలో ఇమిగ్రేషన్ కేసులో న్యాయమూర్తి లారా ప్రొవిన్జినో కోర్టు ఆదేశాలు పాటించడంలో ప్రభుత్వ న్యాయవాదుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు . కానీ అధ్యక్షుడిగా ఉన్న ట్రంప్‌ను బంధించడం మాత్రం జరగలేదు. చైనా, రష్యా లాంటి అణు శక్తులు, ఇతర ప్రభావశీల దేశాలు ట్రంప్ పొగరును అణచివేయడంలో విఫలమవుతున్నాయి. బహుశా వాటికి తమ సొంత ప్రయోజనాలు, వాటి మధ్య ఉన్న విభేదాలు, అమెరికాతో ప్రత్యక్ష ఘర్షణకు దిగడం వల్ల కలిగే నష్టాలను లెక్కలు వేసుకోవడం వల్లకానీ... ఇవన్నీ వాటిని వెనకడుగు వేయిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం, ఫార్మోసా జలసంధి ఉద్రిక్తతలు...ఇవన్నీ ఈ దేశాల దృష్టిని మరల్చుతున్నాయి. ట్రంప్‌ను ఎదుర్కోవడం కంటే, అతనితో చర్చలు జరిపి తమ ప్రయోజనాలు సాధించుకోవడం వారికి లాభదాయకంగా కనిపిస్తోందేమో. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంగతి చెప్పుకోవాలంటే, అది ట్రంప్ వంటి వారిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది. అమెరికా వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్య దేశం కావడం, మరియు దాని మిత్రదేశాలు చాలా వరకు అమెరికా వైఖరికి మద్దతు పలకడం... ఇవి ఐక్యరాజ్యసమితిని నిస్తేజంగా మార్చేశాయి. ఉగ్రవాదం, ప్రపంచ శాంతికి ముప్పు వంటి వాటి గురించి మాట్లాడే ఈ సంస్థ, తనలోని ఒక శాశ్వత సభ్య దేశాధ్యక్షుడే ప్రపంచ శాంతికి అతిపెద్ద ముప్పుగా మారినప్పుడు నోరు మెదపడం లేదు. ఇంతకీ ట్రంప్‌ను నిలువరించే శక్తి ఎవరికైనా ఉందా? సమాధానం...ఉంది. కానీ అది ఒక్క దేశం చేతుల్లో లేదు. అది అంతర్జాతీయ సమాజం ఏకం కావడంలో ఉంది. యూరోపియన్ యూనియన్, చైనా, రష్యా, భారత్ వంటి ప్రధాన శక్తులు ఏకమై, ట్రంప్ ప్రవర్తనను నిరసించి, ఆర్థిక, దౌత్యపరమైన ఆంక్షలు విధించాలి. అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో ముడిపడి ఉంది. ప్రపంచ దేశాలు ఏకమైతే ఒత్తిడి తీసుకురావచ్చు. అంతర్జాతీయ న్యాయస్థానంలో ట్రంప్‌ను, అతని సహాయకులను యుద్ధ నేరాలకు, మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలకు విచారించాలి. చివరకు, అమెరికా ప్రజలే, వారి ప్రజాస్వామ్యం ద్వారా ట్రంప్‌ను నియంత్రించగలరు. ఇప్పటికే ఆయన రేటింగ్ కనిష్ట స్థాయికి పడిపోవడం, ఆయన విధానాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడం... ఇవి ఆశాజనక సంకేతాలు . రానున్న మధ్యంతర ఎన్నికల్లో ఈ వ్యతిరేకత ప్రతిబింబించే అవకాశం ఉంది. అమెరికా రాజ్యాంగం, చట్టాలు, సుప్రీంకోర్టు, కాంగ్రెస్ వీటన్నింటినీ ధిక్కరించే ట్రంప్, నిజానికి అమెరికా ప్రజాస్వామ్యానికే సవాల్ విసురుతున్నాడు. ఈ సవాల్ను ఎదుర్కొనే బాధ్యత ముందుగా అమెరికా ప్రజలదే, వారి రాజకీయ పార్టీలదే. కానీ ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యం మాత్రం చాలా దుర్భరంగా ఉంది. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం, ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలవాల్సిన దేశం, ఒక పొగరుబోతు, నియంతృత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి చేతిలో చిక్కుకుపోయింది. ఈ పరిణామం ప్రపంచానికి ప్రమాదకరమే కాదు, అమెరికాకు కూడా అంతే ప్రమాదకరం. ట్రంప్ పోకిరితనాన్ని ఆపడం ఇక కేవలం అంతర్జాతీయ సమస్య మాత్రమే కాదు, అది మానవాళి మనుగడ ప్రశ్నగా మారింది.

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్



**విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామ సర్పంచ్ తులసి హన్మంతు గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామాభివృద్ధితో పాటు గ్రామంలోని ఏ ఆడపడుచు వివాహం జరిగిన 10,000/-రూపాయలు ఆడపడుచు కానుకగా అందిస్తానని హామీ ఇచ్చారు,ఇందులో భాగంగా ఆదివారం ధన్నారం సత్యమ్మ-అంబయ్య దంపతుల కుమార్తె సోనీ వివాహం జరిగింది ఈ వివాహ మహోత్సవానికి సర్పంచ్ తులసి హన్మంతు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఇచ్చిన మాట ప్రకారం మొదటి కానుకగా 10,000/-రూపాయల చెక్కును పెళ్లి కుమార్తె సోనీకి అందించారు.

# మెట్టుపల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బోనగరి రాజేష్ పటేల్..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరాముడు, సీతాదేవి, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం మరియు దేవాలయ నిర్మాణానికి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ పెండం రాజేందర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికారపార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్, వారి మిత్రుడు రాజు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ పటేల్ మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం అభివృద్ధి చెందేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ ఖమ్మంలో గణపురం క్రీడాకారులు

**విజేత ,గణపురం :** గణపురం మండలం సీఎం కప్ సెకండ్ ఎడిషన్ 2026 రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడలలో పాల్గొన్న గణపురం మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు. సీఎం కప్ 2026 లోభాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి ఖమ్మం లో నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంమండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు కల్లూరి రాజ్ కుమార్, కల్లూరి సాగర్, పసునూటి అభిరామ్ ,కోచ్ మామిడిశెట్టి రవి పాల్గొన్నారు.




# మౌలిక సదుపాయాలు లేని సుమ స్కూల్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్



**విజేత.వెంకటాపురం :** (నూగురు ) వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న సుమ ప్రవేట్ పాఠశాల లో కనీస మౌలిక సదుపాయాలు లేవని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి....... సోడి అశోక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆ యొక్క ప్రైవేట్ పాఠశాలలో టెట్టు బిఈడి టిటిసి లేని ఉపాధ్యాయుల తో ఆ యొక్క పాఠశాల నడిపిస్తున్నారన్నారు అదేవిధంగా విద్యార్థులకు సరిపడా పాన్లు లేక దాంతోపాటు బాత్రూంలు కూడా పూర్తిస్థాయిలో లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బంది పడే పరిస్థితి కనపడుతుంది అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వేళ్ళకు వేలు ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రుల రక్తం తాగుతున్నారు. కానీ ఆ యొక్క పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి కనపడుతుందన్నారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి ఆ యొక్క పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**విజేత,రాయికల్:** తెలంగాణ రాష్ట్ర రాజధాని భాగ్యనగర్ (హైదరాబాద్)లో శనివారం(21 ఫిబ్రవరి 2025) రోజున నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ 2025 కిక్ బాక్సింగ్ పోటీలలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పాయింట్ విభాగంలో పాల్గొని విజయాన్ని సాధించిన విద్యార్థులు పొడగంటి కృష్ణ గోల్డ్ మెడల్ తో పాటు 20 వేల రూ.ల నగదు పారితోషకం మరో విద్యార్థి ఆర్. అక్షయ్ సిల్వర్ మెడల్ తో పాటు 15 వేల రూ :ల పారితోషకం అందుకున్నారు. కిక్ బాక్సింగ్లో నైపుణ్యా ప్రతిభ తో గట్టి పోటీలో విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, బాక్సింగ్ కోచ్ డి.సంతోష్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



**విజేత,రాయికల్ :** రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో గ్రామపంచాయతి ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జగిత్యాల పట్టణంలోని జంబిగద్దే చౌరస్తాలో గల శ్రీపావని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా.శ్రీకాంత్ రెడ్డి యం.డి, డా.పావని రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో వైద్యులు దాదాపు 250మంది రోగులకు ఉచితంగా బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తలారి నాగమణిరాజేష్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. తమ గ్రామానికి వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన వైద్యులు శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, వార్డు మెంబర్లు, రెడ్డి సంఘం అద్యక్షులు కొల్ల కృష్ణారెడ్డి, గ్రామ యూత్ సభ్యులు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీలో విద్యుత్ మరమ్మతులు..

**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీలో విద్యుత్ సిబ్బంది సర్వీస్ వైర్లను బిగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడారు. స్థానిక ఎస్సీ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులు సర్వీస్ వైర్లకు కొంకెలు తగిలించడం వలన విద్యుత్ వైర్లు షాక్ సర్క్యూటై..విద్యుత్ నియంత్రికలు, వీధిలైట్లు కాలిపోవడం జరుగుతుందని, దీంతో గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో..స్థానికులు



తన దృష్టికి తీసుకు రాగా..ఆదివారం స్థానిక విద్యుత్ సిబ్బందిచే ఎస్సీ కాలనీలో ప్రతి పోలుకు సర్వీస్ వైర్లను చుట్టించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 5, 6, 7వ వార్డు మెంబర్లు దొమ్మాటి రమ, బండారి కొమురయ్య, తిప్పారపు మమత-రాజు, విద్యుత్ సిబ్బంది తదితరులున్నారు.

## మిత్రుని కూతురు వివాహ మహోత్సవానికి హాజరైన బాల్యమిత్రులు

1986-87 పదవ తరగతి బ్యాచ్, గోకినేపల్లి హై స్కూల్.



**విజేత ఖమ్మం :-** జీవితంలో ఎన్నో మధుర జ్ఞాపకాలు పంచుకున్న మన మిత్రుని కుటుంబంలో ఒక మహా ఆనందమైన శుభ సందర్భం మిత్రుడు సుధాకర్ కూతురు వివాహం. మన మిత్రుడు కాకనబోయిన సుధాకర్ -వాణి దంపతుల గారాలపట్టి రమ్య వరుడు అంక స్వామి,ల వివాహ మహోత్సవం ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్ శాంతినగర్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మధుర జ్ఞాపకాలు మన బాల్య మిత్రులతో పంచుకోవాలని 1986- 87, 10వ తరగతి బ్యాచ్ కి వివాహ ఆహ్వానాన్ని పంపించారు. ఈ ఆహ్వానాని కి స్పందించిన అందుబాటులో ఉన్న కొంతమంది మిత్రులు ఈ ఆనందాన్ని మన అందరి తరపున పంచుకుంటూ పాపకి మన ప్రేమకు గుర్తుగా మన అందరి తరపున మనస్ఫూర్తిగా ఒక గిఫ్ట్ను బహుకరించడం జరిగినది. ఈ ఆనందవేళ మన గ్రూపు సభ్యులు ఎక్కువ మంది షేర్ చేసుకోవాలని తాపత్రయపడ్డారు . వివిధ కారణాల వలన వివాహ మహోత్సవానికి రాలేకపోయినా మన గ్రూపు తరఫున నూతన వధూవరులను దీవించి అక్షంతలు వేసి సుఖసంతోషాలతో వారి దాంపత్య జీవితం కొనసాగాలని సుధాకర్ దంపతుల ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు రాఘవ,జయలక్ష్మి.జి నాగేశ్వరరావు నాదాచారి,నాగుల మీరా,కే నర్సయ్య,ఐ.వెంకటేశ్వర్లు, జయలక్ష్మి వారి సోదరి విజయ పాల్గొన్నారు. "అందరూ బాగుండాలి -అందులో మనముండాలి ".

## జాతరలో చలివేంద్రం




**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణ కేంద్రం లో జరుగుతున్న శ్రీశ్రీ శివకేశవ(శంభు స్వామి) జాతరలో భక్తులకు ప్రజలకు ఎలాంట ఇబ్బందులకు గురవకుండా చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా మేడిపల్లి సత్యం ఆదేశాలమేరకు చొప్పదండి మున్సిపాలిటీ 5వ వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనుష శ్యామ్ సుందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ లు ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేసీ పెరిగిన ఎండల వల్ల జాతర కు వచ్చిన భక్తుల దాహన్ని తీర్చారు

## ప్రజావారథే... ప్రజల సారథై అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే పాయం

పోతిరెడ్డిపల్లి క్రింది గుంపు వాగుపై నిర్మిస్తున్న

బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**విజేత, పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళబయ్యారం పంచాయతీపోతిరెడ్డిపల్లి క్రింది గుంపు వాగుపై సుమారు . 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనుల పురోగతిని స్వయంగా వీక్షించి, నిర్మాణ నాణ్యతపై అధికారులకు పలు సూచనలు



చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే స్థానిక గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# ఆ కుటుంబానికి ఆపద్బాంధవుడు



**విజేత,మరిపెడ :-** మరిపెడ మున్సిపాలిటీలో 12 వార్డు లో ఐదు రోజుల కింద తమ్మనబోయిన బక్కమ్మ (90) కాలం చెలించడం జరిగింది, ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ కౌన్సలర్ గంట్ల గౌతమ్ రెడ్డి,తమ్మన బోయిన బక్కమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50కేజీ ల బియ్యం అదేవిధంగా 5లీటర్ల వంట నూనె ఇవ్వడం జరిగింది, ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించే వ్యక్తి ఆపద్బాంధవుడు,గంట్ల గౌతమ్ రెడ్డి, ఆపదలో ఉన్న పేదలకు దాతల సహకారంతో నిత్యవసరాలు ఆర్థిక సహాయం అందించే స్థానిక సేవ నిరతులు గ్రామంలో ఆపద్బాంధవుడుగా నిలిచారు.వారితోపాటు తమ్మనబోయిన ఉమేష్,వంగవేటి భరత్,ఉడుగుల రాజు,తమ్మనబోయిన కృష్ణ,పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్





**విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ డివిజన్ పరిధిలో టేక్మాల్ రైతు వేదిక వద్ద పెద్ద శంకరంపేట్ టేక్మాల్ రేగోడు అల్లాదుర్గ్ రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ ఎస్ఎంఏఎం(రాహీూవీ )2025-26 పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ చేతులమీదుగా పెద్ద శంకరంపేట్ మండలంలోని సబ్సిడీపై అప్లై చేసుకున్న రైతులకు ఐదు తైవాన్ పవర్ స్ప్రేయర్లు, ఒక రోటవేటరు రెండు పవర్ వీడర్లు వ్యవసాయ పరికరాలు అందజేశారు మిగతా అప్లై చేసుకున్న రైతులకు వారం రోజుల లోపల అందజేయడం జరుగుతుంది ని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు . ఇంకా రైతులు ఎవరైనా కావలసినవారు అవసరం ఉన్నవారు సబ్సిడీపై రోటవేటర్లు పవర్ స్ప్రేయర్లు బ్రష్ కట్టర్స్ స్ట్రా బేలర్స్ ఎంబి ప్లవ్వులు అప్లై చేసుకోవడానికి సమయం వారం రోజులు ఉన్నది కావున అవసరమున్న రైతులు వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి డిడి తో సహా పట్టా పాసుబుక్కు ఆధార్ అప్లికేషన్ ఫారం అందజేయగలరని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఏఈవోలు వినీత్, అఖిల్, సుభాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేద ఇన్ఫ్రా గ్రూప్స్ శ్రీహిత ఫామ్స్ ప్రారంభోత్సవం







**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం యాచారం సాగర్ హైవే కు పక్కనే గల వేద ఇన్ఫ్రా గ్రూప్స్ శ్రీహిత ఫామ్స్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద ఇన్ఫ్రా గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి మాట్లాడుతూ.... హైదరాబాదులో నివసించే ప్రజలు బిజీ లైఫ్ స్టైల్ లో నేడు పొల్యూషన్ పెరగడం వల్ల అందరూ ప్రశాంతత కోసం ఫామ్ లైన్స్ కావాలనుకుంటున్నారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజినల్ రింగ్ రోడ్ మధ్యన ఫ్యూచర్ సిటీ కి కూతవేటు దూరంలో 5 ఎకరాలలో సామాన్యులకు మధ్యతరగతి వారికి అనుకూలమైన ధరలో ముందుకి వేదా ఇన్ఫ్రా గ్రూప్స్ వచ్చిందని ఈ మంచి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద ఇన్ఫ్రా గ్రూప్స్ డైరెక్టర్స్, పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ బరిలో యువ నాయకుడు

**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా కేరమేరీ మండలం పరండోలి ఎంపిటిసి స్థానం నుండి ఎన్నికల బరిలో నిలిచేందుకు యువ నాయకుడు రాథోడ్ రమేష్ తనవంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సామాజిక అంశాలపై అవగాహన కలిగిన నాయకుడిగా ఆయన మండల జిల్లా రాజకీయాల్లో చురుకైన కదలికలు కొనసాగిస్తున్నారు ఎస్టి సామాజిక వర్గానికి చెందిన ఆయన స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమై ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు ముఖ్యంగా గ్రామ మండల జిల్లా స్థాయి వరకు సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి



తీసుకెళ్లడంలో ఆయన ముందుంటున్నారు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్గా జిల్లా ప్రాంతంలో పాలనలోని లోపాలకు ఆయనకు లోతైన అవగాహన ఏర్పడింది సామాజిక సమస్యలు పేదల జీవనస్థితిగతులు ప్రజల కష్టాలను స్వయంగా చూసిన ఆయన ప్రజా ప్రతినిధిగా మారి నేరుగా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు సామాజిక సేవ అనుభవం ఆయన రాజకీయ ప్రయాణానికి బలమైన పునాదిగా మారుతుందని విశ్లేషణలు వ్యక్తం అవుతున్నాయి ఎన్నికల సమయం దగ్గర పడుతున్నడంతో ఆయన వేస్తున్న అడుగులు మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి ఏ రాజకీయ పార్టీ మద్దతు ఉన్న లేకపోయినా స్వతంత్ర అభ్యర్థిగానైన బరీలో నిలిచి ప్రజాసేవ చేయాలని కృత నిశ్చయంతో ఆయన ఉన్నట్టు తెలుస్తోంది యువత సామాన్య కుటుంబాలతో ఉన్న సానిహిత్య సంబంధాలు ఆయన గెలుపుకు ప్రధాన బలంగా మారనుంది ప్రజల పక్షాన నిలబడి కొత్త నాయకత్వం కోసం ఎదురుచూస్తున్న వర్గాలు ఇప్పుడు రాథోడ్ రమేష్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయి మండల రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఆయన పోటీ ప్రధాన కారణం కావచ్చు అని భావిస్తున్నాయి సామాజిక సేవ చేస్తూ అతి తక్కువ కాలంలోనే జిల్లా ప్రజల మన్ననలు పొందిన ప్రజా సేవకుడిగా ఆయన పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు

# సొంత నిధుల తో బోరు బావి తవ్వించిన అపర భగీరథుడు!తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.!!





**విజేత శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని మొన్న గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన సందర్భంగా హామీ మేరకు 11వ.వార్డులో ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, వారి సొంత నిధుల నుండి బోరుబావి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య వార్డు సభ్యులు రెడ్డిపల్లి స్వరూప అశోక్,ముయ్యడ్డి ముత్యాలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ షేర్పల్లి నరేష్,కొవ్వూరి యాదగిరి, పెద్దకోళ్ల విక్రం,మాజీ వార్డు సభ్యులు, వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్,ముయ్యడ్డి సింహం,పంబలా సంతోష్, కుంట రాజు,సీనియర్ నాయకులు,బాసంపల్లి రామా గౌడ్,దడువై అశోక్, దొడ్ల అశోక్,బాసంపల్లి సుదర్శన్ గౌడ్, వరగంటి రమేష్ గుప్త,రాజీపేట శేఖర్,గడిగూడెపు నాగరాజు,వడ్ల ప్రభాకర్ చారి,కదిర్,లాస్కర్ గొండస్వామి,పూలయగారి నాగరాజు పత్రాల త్రినేష్,వజ్జ హరి,వజ్జ శామ్,కుంట లింగం, కుంట మైసయ్య,చింతకింది శంకర్,చింతకింది బిక్షపత్తి,కర్రే నర్సింలు,పెద్దకొల్లా నర్సింలు, పెద్దకొల్లా ప్రవీణ్,చింత కింది పోచయ్య,కర్రే రాజు,రెడ్డి పల్లి పోచయ్య,కిచనోలా పోచం, బోరంపేట దుర్గయ్య,పెద్దకొల్లా ప్రశాంత్,పెద్ద కోళ్ల అనిల్,కర్రే కృష్ణ,చింతకింది దసరాత్,కర్రే రవి,చింతకింది నర్సింలు,కుంట భారత్,కుంట గణేష్,పెద్ద కోలా నవీన్,పెద్ద కోలా జగదీష్,పెద్ద కోలా నవీన్,పెద్దకోలా రాజు, చింతకింది సాయిలు,కర్రే నవీన్,పెద్ద ఎత్తున పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు,కాలనీ వాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన దుండిగల్ పెద్దమ్మ తల్లి జాతర



**అక్షర విజేత,దుండిగల్ :-** ఘనంగా జరుగుతున్న దుండిగల్ శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ఈ జాతర కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.జాతర సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, విజయ గణపతి ఆశీస్సులతో చేపట్టే ప్రతి కార్యం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భక్తులకు స్వయంగా ప్రసాదం పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తాజా మాజీ కౌన్సిలర్లు ఆనంద్ కుమార్, జక్కుల శ్రీనివాస్, కుంటి నాగరాజు, దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, డైరెక్టర్ ఈ శ్రీనివాస్, నాయకులు మొర అశోక్, ఉప్పరి కృష్ణ, యువ నాయకులు విష్ణు యాదవ్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.భక్తి పారవశ్యంతో కొనసాగుతున్న పెద్దమ్మ తల్లి జాతర వేడుకలు దుండిగల్ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా శ్రీ మాతా మహంకాళి అమ్మవారి జాతర





**విజేత, ఇబ్రహీంపట్నం :-** అబ్దుల్లాపూర్మెట్ మండలం తారమాతిపేటలో శ్రీ మాతా మహంకాళి అమ్మవారి జాతర వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకకు భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జాతరకు విచ్చేసి అమ్మవారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఆయనకు ఆశీర్వాదాలు అందజేశారు. ధార్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతాయని, ఇటువంటి జాతరలు సమాజ ఐక్యతకు దోహదపడతాయని ఈటెల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వడ్డపల్లి పాపయ్య, బల్దేవ్ రెడ్డి, మండల్ జనరల్ సెక్రెటరీ మేడిపల్లి వెంకటేశం, మందుగుల బాలరాజ్, గ్రామ శాఖ నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటగుళ్లు శిల్ప సంపద అద్భుతం

ఇంగ్లండ్ దేశస్థులు సిమన్, వాలేరీ





**విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతమని ఇంగ్లాండ్ దేశానికి చెందిన సిమన్, వాలేరీ లు అన్నారు. ఆదివారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను చరిత్ర ను రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలి

రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఏదులాపురం మున్సిపాలిటీనీ ఆదర్శంగా తీర్చిదిద్దాలి.

ఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి.





**విజేత ఎదులాపురం :-** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

ఏదులాపురం మున్సిపాలిటీ కి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత, వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని, అనేక మౌలిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుద్ధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డులో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును చేదించిన కూసుమంచి పోలీసులు

రూరల్ ఏసిపి కార్యాలయం ఖమ్మం.





**విజేత ఖమ్మం :** రచయిత, యూ ట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీసులు ఛేదించారు. శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పరిస్థితులను, పరిణామాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఆర్థిక లావాదేవీల వివాదమే శ్రీనివాస్ దారుణ హత్యకు దారి తీసినట్లు చెప్పారు. అశ్వరావుపేటకు చెందిన సుపారీ ముఠా శ్రీనివాస్ ను కత్తులతో పొడిచి, ఇనుపరాడ్లతో కొట్టి చంపినట్లు ఏసీపీ తెలిపారు. ఈ హత్యోదంతానికి, పవన్ కళ్యాణ్ పై శ్రీనివాస్ రాసిన పుస్తకానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏసీపి తిరుపతిరెడ్డి కథనం ప్రకారం.. బొగ్గుల శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పూర్తి వివరాల్లోకి వెడితే. బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా, రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూ ట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు "బొగ్గుల బీబీక్ "పేరుతో జి ఎస్ టి లైసెన్స్ ఉండగా, వేణుమాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు. అయితే ఇందుకు రూ. కోటి పైనే జీఎస్టీ జరిమానా చెల్లించాల్సిన పరిస్థితుల కారణంగా శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డిల మధ్య తీవ్ర విభేదాలు, వివాదాలు తలెత్తాయి. ఆర్థిక ఒత్తిడికి బొగ్గుల బీబీక్ కంపెనీ జీఎస్టీ లైసెన్స్ తిరిగి యాక్టివేట్ చేయించడం, కోటి రూపాయల జరిమానా భారం తదితర అంశాలు తోడవడంతో వేణుమాధవ్ రెడ్డి మదిలో హత్య యోచన మెదిలింది. ఈమేరకు కుట్ర పన్నిన వేణుమాధవ్ రెడ్డి అశ్వారావుపేటకు చెందిన పోకల కోటేశ్వర్ రావును, షేక్ అబ్దుల్ హఫీజ్ ను, మహ్మద్ అజ్మత్ ఆలీ ఖాన్ తో కలిసి శ్రీనివాస్ హత్యకు కుట్ర పన్నాడు. కుట్ర అమలులో భాగంగా పోకల వెంకటేశ్వర్ రావు, అబ్దుల్ హఫీజ్, ఆజ్మత్ ఆలీఖాన్ ముఠాకు రూ. 5.00 లక్షల మొత్తాన్ని వేణుమాధవ్ రెడ్డి సుపారీగా చెల్లించాడు. చెల్లించాల్సిన డబ్బును ఇస్తామంటూ ఈనెల 13వ తేదీన రాత్రి శ్రీనివాస్ ను ఆయా ముఠాతోపాటు వేణుమాధవ్ రెడ్డి నమ్మించారు. డబ్బుకోసం విజయవాడకు వెడదామని చెప్పి శ్రీనివాస్ ను కారులో తీసుకువెళ్లారు. ఆ మరుసటి రోజు 14వ తేదీన తెల్లవారుజామున నకిరేకల్ నుంచి జనగామ వైపునకు వెళ్లే దారిలో నిర్మానుష్య ప్రదేశంలో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో శ్రీనివాస్ తలపై కొట్టి, పొడిచి దారుణంగా హత్య చేశారు. శ్రీనివాస్ ను ఈ విధంగా చంపిన తర్వాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పథకరచన చేశారు. ఇందులో భాగంగానే మృతదేహాన్ని కారులో తీసుకుని పాలేరు రిజర్వాయర్ లోకి పడేసి, అదుపుతప్పిన కారు ప్రమాద ఘటనగా నమ్మించేయత్నం చేశారు. అయితే మొత్తం ఘటనలో ట్విస్ట్ ఏమిటంటే.. కారును రిజర్వాయర్ లోకి తోసేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన సుపారీ ముఠా మాత్రం పోలీసుల దర్యాప్తు నుంచి తప్పించుకోలేకపోవడం. కాగా ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు జరిపిన కూసుమంచి సీఐ సంజీవ్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎస్ఐలు నాగరాజు, సంతోష్, జగదీష్, ప్రొబేషనరీ ఎస్ఐ దివ్యలను ఏసీపీ తిరుపతిరెడ్డి అభినందించారు. అదేవిధంగా ఈ కేసులో సహకరించిన శ్రీకాంత్, సతీష్, వినయ్, ఉదయ్, పూర్ణచందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోభన్, సీతారాములు, హోంగార్డు రాంబాబును ఏసీపీ ప్రశంసించారు. నాలుగు టీంలుగా దర్యాప్తును విజయవంతంగా పూర్తిచేసి, నిందితులను అరెస్ట్ చేసిన ఆయా అధికారులకు, సిబ్బందికి రివార్డులను కూడా ఏసీపీ అందించారు.

# పంచముఖి మున్నూరు కాపు సంఘం ఐక్యత గల సంఘం

మున్నూరు కాపులను ఒక్క తాటి పైకి తెచ్చేలా ప్రణాళిక

పంచ ముఖ మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా

మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్.



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పంచ ముఖి మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, మీలో ఉన్న ఐక్యత అన్ని సంఘాలలో రావాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు. జిల్లాలో ఉన్న మున్నూరు కాపులందరిని ఏకం చేసి, ఒకే తాటిపైకి తెచ్చేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఆదివారం వినాయక్ నగర్ లో గల పంచముఖి మున్నూరు కాపు సంఘం 2026-27 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ హాజరయ్యారు. నూతన అధ్యక్షులు మిద్దె రవికుమార్, ప్రధాన కార్యదర్శి దారం పోతన్న, కోశాధికారి కర్క రమేష్ లతో పాటు 22 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్నూరు కాపుల ఐక్యత వల్లనే ఇది సాధ్యమవుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన కులం మున్నూరు కాపులదని, ఈ సంఘం బలోపేతం కోసం తన తండ్రి ధర్మపురి శ్రీనివాస్ ఎంతో కృషి చేశారన్నారు. సంఘాలకు భవనాలతో పాటు సభ్యులకు ఎలాంటి కష్టం వచ్చిన అండగ నిలిచారని, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తాను ధర్మపురి శ్రీనివాస్ అడుగుజాడల్లో నడుస్తూ సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానన్నారు. ఇటీవల గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి కూడా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసిలు ల ఎన్నికల్లో కాపు అభ్యర్థులకు సహాయ సహకారాలు అందిస్తామని గుర్తు చేశారు. అనంతరం నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ కు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పంచముఖి సంఘ అభివృద్ధి తోడ్పాటు నందించాలని వినతిపత్రం అందజేశారు. నూతన అధ్యక్షులు మిద్దె రవికుమార్ మాట్లాడుతూ అధ్యక్షులుగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ రెండు సంవత్సరాల కాల పరిమితిలో సంఘమ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో పని చేస్తానన్నారు. అందరి సహకారంతో సంఘాన్ని ముందుకు తీసుకువెళ్తానన్నారు. ప్రధాన కార్యదర్శి దారం పోతున్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న సంఘ సభ్యులకు సేవ చేస్తానన్నారు. కోశాధికారి కర్క రమేష్ మాట్లాడుతూ సంఘంలో సేవ చేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్క సభ్యుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అందరి సహాయ సహకారాలతో సంఘం కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలికిషన్, గడ్కోల్ శ్రీనివాస్, రాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

అధ్యక్షులుగా మిద్దె రవికుమార్, ప్రధాన కార్యదర్శి దారం పోతన్న, కోశాధికారి కర్క రమేష్, గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీశైలం, ఆమ లద్దు శంకర్, ముఖ్య సలహాదారులు హరిదా సాయి రెడ్డి, చిట్టి నారాయణరెడ్డి, వైసాక్షి సంతోష్, పెద్ద కాపులు నగుర్త ధర్మేందర్, సోమిరెడ్డి జగదీష్, ఉపాధ్యక్షులు యేల్మల శంకర్, ముకుందం శ్రీనివాస్, పంతుల ముత్యం, ఆసాని లచ్చన్న, కార్యనిర్వహక కార్యదర్శి బొల్లం అంజిరెడ్డి, సహాయ కార్యదర్శులు నక్క రఘునందన్, జగసంద్రపు లక్ష్మీనర్సయ్య, ప్రచార కార్యదర్శులు పుప్పాల ప్రదీప్, గడ్కోల్ సంతోష్,కార్యవర్గ సభ్యులు బంటు హనుమండ్లు,బేల్దారి కృష్ణ,ఆకుల తిరుమల్, మిద్దెల రాజు, సామశివ కుమార్ లను ఎన్నుకున్నారు.

# సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోండి - జీవితాన్ని ఆస్వాదించండి





బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి.



**విజేత ఖమ్మం :** విద్యార్థి దశ నుంచి సానుకూల దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని తద్వారా అన్ని సానుకూలంగా మారతాయని మనం ఏం కోరుకుంటామో అదే మన భవిష్యత్తు అని బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ జి.భారతరాణి హితవు పలికారు. ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు నందుగల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, బాలుర వసతి గృహ సముదాయం నందు "ఒత్తిడి నిర్వహణ -సంతోషకరమైన బాల్యం" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ జి.భారతరాణి మాట్లాడుతూ ఎవరి జీవితము పూలపాన్పు కాదని, కష్టతరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ప్రయత్నం చేస్తేనే విజయం యొక్క రుచిని ఆస్వాదిస్తారని అన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సజ్జన సాంగత్యం, సానుకూల దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్న చిన్న విషయాలకి కృంగిపోవడము ఒత్తిడికి లోనవడము ఒంటరిని అనే భావనను వదిలివేయాలని, చదువుపై శ్రద్ధ ఆసక్తి , సాధన అనేది మన భవిష్యత్తు ను నిర్ణయిస్తాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు సబ్జెక్టు పై పట్టు సాధించాలని చిన్నచిన్న విభాగాలుగా అంశాలను విభజించి చిత్రాల రూపంలో గుర్తుంచుకొని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1048 కి ఫోన్ చేసి సహాయం పొందాలని కోరారు. బాలలకు సహాయకారిగా ఉండడానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు.ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ అపజయాలు ఎప్పుడూ మన భవిష్యత్తుకు కొలమానం కాదని, కృంగిపోకుండా మరోసారి ప్రయత్నం లోపం లేకుండా శ్రద్ధ పెడితే విజయం చేతికందుతుంది అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నారని ఇది చాలా సాధారణ విషయమని దానిని అధిగమించాలంటే మనల్ని మనం తెలుసుకోవడం ఏకైక మార్గమని తెలిపారు. భావోద్వేగాలను అణిచివేయకుండా, నమ్మకమైన వ్యక్తులతో చర్చించడం ద్వారా లేదా మనసుకు నచ్చిన పని ఏదైనా ఆటలు ఆడడం, డ్రాయింగ్, బుక్ రీడింగ్, ధ్యానం, వంటివి అలవాటు చేసుకోవడం ద్వారా ఆందోళన తగ్గించుకోవచ్చని తెలిపారు. తమ సంస్థ ద్వారా నిరంతరం బాలలకు మానసిక ఒత్తిడి అధిగమించడానికి అవగాహన కార్యక్రమంలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు టీ.స్టాలిన్, ఎన్.రమేష్, నాల్గవ తరగతి సిబ్బందిఎస్. తిరుపతి రావురాములు, ఇందిర, మరియు కాంప్లెక్స్ వసతిగృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైయరు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మాజీ ఎమ్మెల్సీ శ్రీ రాములు నాయక్, బంజారా సోదరి, సోదర మనులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం!

దొంతి జడ్.పి.హెచ్.ఎస్ 2008-2009 బ్యాచ్!!






**విజేత, శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎంతో ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ సమావేశమయ్యారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, మధురానుభూతులను పంచుకున్నారు.17 సంవత్సరాలు గడిచిన తర్వాత ఒకేచోట కలుసుకోవడం అందరికీ ప్రత్యేక అనుభూతిని కలిగించింది. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలు, తరగతి గదుల్లో జరిగిన సరదా క్షణాలు, ఉపాధ్యాయుల సూచనలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలుఅన్నీ మళ్లీ కళ్లముందు ప్రత్యక్షమైనట్లు అనిపించాయని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మధుసూదన్, సోమశేఖర్, బిక్షపతి, శ్రీనివాస్, సౌభాగ్య, కృష్ణవేణి, ప్రమీలలు హాజరై పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల అభివృద్ధి పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, జీవితంలో క్రమశిక్షణ, కృషి, సమయపాలన ఎంతో ముఖ్యమని సూచించారు. పూర్వ విద్యార్థులు కూడా తమ ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ, వారి మార్గదర్శకతే తమ విజయాలకు పునాది అని పేర్కొన్నారు.సమ్మేళనం సందర్భంగా పరిచయ కార్యక్రమం, అనుభవాల పంచుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొందరు తమ విద్యార్థి దశలోని ఫోటోలు ప్రదర్శించి అందరినీ ఆనందంలో ముంచేశారు. పరస్పర సహకారంతో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలుచేపట్టాలనినిర్ణయించుకున్నారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందించేందుకు సిద్ధమని తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనం పాత బంధాలను మరింత బలపరచడమే కాకుండా, కొత్త ఉత్సాహాన్ని నింపింది. చివరగా సమూహ ఫోటోలు తీసుకుంటూ, ఇలాంటి సమావేశాలు తరచుగా నిర్వహించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని ముగించారు.

# నిజాంపేట లో ప్రజావాణికి కలెక్టర్ రాహుల్ రాజ్



**విజేత మెదక్ :** ప్రజల సమస్యలను సమీపంలోనే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి నేరుగా పిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించి వాటిపై తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువవుతున్నాయని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా అధికారులు పేర్కొన్నారు. భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యుత్, తాగునీరు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, నిర్ణీత గడువులో పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కార్యాలయం వెల్లడించింది. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఒక ముఖ్య వేదికగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. నిజాంపేట్ మండలానికి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని జిల్లా అధికారులు కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# అదుపు తప్పి ఆటో బోల్తా



**విజేత ప్రతినిధి :**ఏదుల ఏదుల మండలం అనంతపురం కుంటకట్ట పైప్రతి ప్రతి ఆదివారం నాయినపల్లి మైసమ్మ దర్శన నానికి ఉమ్మడి మహబూబ్ నగర్ మరియు కర్నూల్ భక్తులు మైసమ్మ దర్శనకి వెళ్ళుతుంటారు ఈయొక్కరహదారి వెంబడి వనపర్తి నుండి ఆర్ టి సి ప్రవేట్ వాహనాలు చాలా వెళుతుంటవి అనంతపురం చెరువు కట్ట విశాలంగా లేనందున దర్శనానికి బిజినపల్లి మండలం మమ్మాయి పల్లి గ్రామానికి చెందిన నలుగురు పెద్దవాళ్ళు ఇద్దరు చిన్నపిల్లతో వెళుతున్న ఆటో కట్టపై నుండి క్రిందకు అదుపు తప్పి వరి చేన్లో పడడం జరిగింది అది గమనించిన అనంతపురం చెందిన కొంతమంది యువకులు సహాయంతో ఆటోని వరి చెలనుండి రోడ్డు మీదికి తేవడం జరిగింది ఆటోలో ప్రయాణించిన ప్రయాణికులకు ఎలాంటి ప్రాణ హాని జరగలేదు చిన్న చిన్న గాయాలు అయ్యావాని అనంతపురం యువకులు తెలిపారు

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం



**విజేత మహేశ్వరం :** వికారాబాద్ జిల్లా, మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసి ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం పై దాడి చేయడం అంటే రాజ్యాంగం పై దాడి చేయడమే. కొంతమంది ఉన్మాద భావజాలం కలిగిన వాళ్లు ఈ పిరికిపంద చర్యకు పాల్పడ్డారు. దాడులు చేసినంత మాత్రాన అంబేద్కర్ ఆలోచన విధానం ఆగదు. ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీలు అన్ని రంగాలలో భాగస్వాములు కావడానికి అంబేద్కర్ కారణం. అలాంటి మహనీయుడు పై విషం చిమడం సరైనది కాదు. ఈ దేశానికి అంబేద్కర్ ఆలోచన విధానమే శరణ్యం. కాబట్టి విగ్రహం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

# లయన్ విజయానంద్ కు ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మెడల్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320డి?ఎంపవర్ అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో నిజామాబాద్ ఇందూర్ క్లబ్ కు చెందిన జిల్కార్ విజయానంద్ కు ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డ్ , డిస్ట్రిక్ట్ గవర్నర్ మెడల్ ను 2024-25 డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపాటి అందచేశారు. శనివారం రాత్రి సికింద్రాబాద్ లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో 2024-25 సంవత్సరంలో వారి జోన్ పరిధిలోని ఇందూర్, కామారెడ్డి,?కామారెడ్డి వివేకానంద, సదాశివనగర్ క్లబ్బులు నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా లయన్ విజయానంద్ తనకు అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తమ జోన్‌కు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ ఘట్టమనేని బాబురావు, విశిష్ట అతిథి సూర్యరాజ్ 2025-26 గవర్నర్ అమర్నాథ్ రావు, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయలక్ష్మి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరసింహ రాజు,ప్రవీణ్ మంత్రి,శ్రీధర్,మధు, డిస్ట్రిక్ట్ 320డికి చెందిన పూర్వ గవర్నర్లు, లయన్ అధికారులు, వివిధ క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### కళాకారుల ఆధ్వర్యంలో కీబోర్డు ఆంజనేయులు సంతాప సభ



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కళ కోసం ప్రాణాలు సైతం లెక్క చేయని గొప్ప కళాకారుడు కీ బోర్డు ఆంజనేయులు అని, ఆయన లేని లోటు తీరనిదని సిర్ప లింగం, రాంపూర్ సాయి అన్నారు. ఆదివారం సుభాష్ నగర్ లో గల పెన్షనర్స్ భవన్ లో సకల కళాకారుల ఆధ్వర్యంలో కీబోర్డ్ అంజన్న యాదిలో సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభకు సిర్ప లింగం అధ్యక్షత వహించారు. అంజన్న చిత్రపటానికి జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న జ్ఞాపకాలను వేదిక మీద పంచుకున్నారు. ప్రజా సంఘనాయకులు కళా సంస్థల అధ్యక్ష కార్యదర్శులు అంజన్న గురించి మాట్లాడారు. సభాధ్యక్షుడు సిర్ప లింగం మాట్లాడుతూ అంజన్న తెలంగాణ పోరాటంలో ధూమ్ ధాం తో పాటు అనేక కళా సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.నిజామాబాద్ అందరి కళాకారులతో స్నేహభావం తో మేలిగే, మృదు స్వభావి అంజన్న అని కొనియాడారు. నిజామాబాద్, ఆదిలాబాద్ కరీంనగర్, రంగల్ ఉత్తర తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి రాష్ట్రం వరకు అనేక జిల్లాల్లో సంస్థల ప్రోగ్రాంలలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో కలిసి మెలిసి అనేక కార్యక్రమాలు చేసే వాడన్నారు. అంజన్న ప్రజానాట్యమండలి అరుణోదయ తన కీబోర్డు ద్వారా అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు సేవలు అందించారన్నారు.ఈ సందర్భంగా అష్ట గంగాధర్, రాంపూర్ సాయి, కోకిల నాగరాజు, ఆర్టీసీ శ్రీనివాస్ లు మాట్లాడుతూ అంజన్న భౌతికంగా మధ్య లేకున్నా ఆయన మాతోనే ఉంటారన్నారు. కళాకారుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని ప్రభుత్వాలు కళాకారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళ పై ఉన్న అభిమానంతో ఇంటిని పట్టించుకోకుండా జీవితమంతా కలకోసమే పని చేసే వాడే కళాకారుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కోకిల నాగరాజు, ఆర్టీసీశ్రీనివాస్, వాడి కర్క రమేష్, కృష్ణ, అరుణోదయ దాసు, దుష్యంత్, గోరకంటి రాజు (పాడ్), క్రాంతి, మహేందర్, మరి పెల్లి మనోహర్, మిద్దె నర్సారెడ్డి, సంజీవ్ ప్రజానాట్యమండలి నర్సింగ్, పాట మహేష్, కీబోర్డ్ వంశీ, వర్మ, సౌండ్ అరుణ్, డోలక్ భీమ్, సవిత, విజయ్ మాల, నిహారిక,మనోజ,మీనా, గోదావరి, గణేష్, గోపాల్ ప్రముఖులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటారమణ రెడ్డి క్యాంప్ ఆఫీస్ పై దాడికి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి చౌరస్తా లో సీఎం దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తన అనుచరులు, కాంగ్రెస్ నాయకులు కలిసి ఎమ్మెల్యే పై దౌర్జన్యంగా దాడి చేసేందుకు కుట్ర పన్నారని, కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు నిజమైతే వాటికి సంబందించిన రుజువులను అధికారుల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కేవీఆర్ తగిన రుజువులను కలెక్టర్ ముందు పెట్టెందుకు సిద్దమయ్యారని, దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు కూడా ముందుకు రావాలని సవాల్ విసిరారు. ఉమ్మడి జిల్లాలో ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని సహించలేని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, కార్పొరేటర్లు స్రవంతిరెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులున్నారు.

# పాలమాకుల గ్రామాన్ని ఐక్యత తో అభివృద్ధి లో ఆదర్శం గా నిలుపుకుందాం

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**విజేత,సిద్దిపేట ప్రతినిధి:** హరీష్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్లతో నిండు కుండల ఊర చెరువు పాలమాకుల మీదుగా ఫోర్ లైన్ రోడ్డు విద్యుత్ వెలుగులు.పాలమాకుల మీదుగా రింగ్ రోడ్డు తో ఎంతో ఉపయోగం నియోజకవర్గం లోనే మొట్టమొదటి కొనుగోలు కేంద్రం పాలమాకులలో ఏర్పాటు చేసుకున్నాం. 15 ఏళ్ల నుండి మొట్టమొదట వడ్ల కొనుగోలు కేంద్రం ఇక్కడే ప్రారంభం చేస్తాము ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 4వేల పెన్షన్, మహిళలకు 2500 ఏగొట్టింది. భవిష్యత్ లో పాలమాకుల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం నంగునూర్ మండలం పాలమాకుల గ్రామం లో శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నంగునూర్ మండలం పాలమాకుల గ్రామం లో జరుగుతున్న శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అద్భుతం గా జరిగింది. యాదవుల కుల దైవం గా శ్రీ కృష్ణున్ని కొలుస్తారు గ్రామం లో శ్రీ కృష్ణ స్వామి ప్రతిష్ట జరగడం చాలా సంతోషం గా ఉంది. పాలమాకుల గ్రామం లో అందరు కలిసి మెల్సి ఉండాలి. ఐక్యత తో అభివృద్ధి లో ఆదర్శంగా నిలుపుకోవాలన్నారు ఎంతో ఐక్యత తో ఉన్న గ్రామం అదే ఐక్యత తో ఉండాలన్నారు.. గ్రామం లోని ఊర చెరువు కు కాళేశ్వరం నీళ్లు నింపుతున్నాం నిండు కుండల ఊర చెరువు నీళ్లతో కళకళ లాడుతుందని చెప్పారు. గ్రామం లో 100% సిసి రోడ్లు పూర్తి చేసుకున్నాం, సిద్దిపేట నియోజకవర్గం లోనే మొదటి వడ్ల కొనుగోలు కేంద్రం పాలమాకుల గ్రామం లో ఏర్పాటు చేసుకున్నాం15 ఏళ్లుగా వడ్ల కొనుగోలు కేంద్రం పాలమాకుల గ్రామం నుండే ప్రారంభిస్తున్న. వడ్ల, మక్కలు కొనుగోలు కేంద్రం నాలుగు ఊర్లు అమ్ముకొనే విధంగా గ్రామం ఉపయోగ పడుతుందని చెప్పారు పాలమాకుల గ్రామం మీదుగా ఫోర్ లైన్స్ రోడ్డు చేసుకున్నము రెండు మూడు రోజుల్లో లైట్స్ కూడా ఏర్పాటు చేసుకుంటాం, పాలమాకుల మీదుగా రింగ్ రోడ్డు నిర్మాణం చేసుకొని నలుదిక్కుల రోడ్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 200 ఉన్న పెన్షన్ ను 2వేలు చేసాడు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 4వేలు ఇస్తా అని మాట తప్పిందని చెప్పారు, మహిళలకు ఇస్తా అన్న 2500 ఏగొట్టిందని మండిపడ్డారు. యాదవులకు స్థలం ఇప్పించి బోర్ మోటార్ కూడ ఏర్పాటు చేసిన యాదవుల కమ్యూనిటీ కి 5లక్షలు ఇచ్చానని గుర్తు చేశారు గ్రామం లో బాలవికాస వాటర్ ప్లాంట్ నియోజకవర్గం లోనే మొట్టమొదలు ప్రారంభం చేసుకున్నాం. నా స్వంత ఖర్చు లతో వాటర్ క్యాన్స్ ఇప్పించాను, ఉపాధి కూలీలకి వాటర్ బాటిల్స్, టిఫిన్ బాక్స్ లు ఇచ్చాను, ఊరు ఊరికి లైట్స్ ఇచ్చానని చెప్పారు.. ఇలా ఎల్లపుడు ప్రజల శ్రేయస్సు కు నా శక్తి వంచన లేకుండా పని చేస్తున్నాను. ఎల్లప్పుడూ మీ సేవలో ఉంటానని. శ్రీ కృష్ణ స్వామి ఆశీస్సులతో అన్నింటా మంచి జరగాలని కోరుకున్నారు.

# సీతాఫలమండి మేడి బావి వద్ద అక్రమ బోర్లు -- రెవెన్యూ అధికారుల మౌనం పై ఆగ్రహార్





**విజేత, హైదరాబాద్ బ్యూరో:** సీతాఫలమండి మేడి బావి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా బోరు తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఊడ లమ్రి స్థలంలో శిధిలావస్థలో ఉన్న పాత భవనాన్ని ఇటీవల కూల్చివేసి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి బిల్డర్ ప్రణాళికలు సిద్ధం చేశారు. ముందుగా లోతైన సెల్లార్ తవ్వి అందులో రోబోటిక్ బోర్ వేస్తుండగా రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీతాఫలమండి, వారసిగూడ, లాలాగూడ తదితర ప్రాంతాల్లో కూడా ఇదే తరహాలో అక్రమ సెల్లార్లు, బోర్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఒక్క బోరుకు అనుమతి తీసుకుని అదే లేఖను చూపిస్తూ పలు అక్రమ బోర్లు వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సెలవు రోజులు, శని--ఆదివారాల్లో అనుమతులు లేకుండా బోరింగ్ పనులు చేపట్టడం పరిపాటిగా మారిందని తెలిపారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న స్థలంలో భారీ గుంత తవ్వి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. రాత్రివేళ వాహనదారులు అదుపు తప్పి గుంతలో పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాల్టా చట్టం ప్రకారం కమర్షియల్ బోరింగ్‌కు కనీసం 600 చదరపు గజాల స్థలం అవసరమని, ప్రస్తుతం బోరింగ్ జరుగుతున్న స్థలం 300 చదరపు గజాలకు మించదని పేర్కొన్నారు. చట్టం సెక్షన్ 9(1) ప్రకారం అక్రమ బోర్లపై జరిమానాలు విధించాలని, సంబంధిత బిల్డర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి పోలీసుల నోటీసులు

### ఆకుల యాదగిరిని నిర్బంధించడం పై స్పందించిన పోలీసులు.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఆయన కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి ఇబ్రహీంపట్నం పోలీసులు నోటీసులు జారీ చేశారు. క్రైం నెంబర్ 119/2026 కింద బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం ఈ నోటీసులు జారీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కౌన్సిలర్ ఎన్నికల సర్టిఫికేట్‌ను బలవంతంగా లాక్కోవడం, బాధితుడు ఆకుల యాదగిరి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం, బాధితుడిని మూడు రోజుల పాటు నిర్బంధించినట్లు ఆరోపణలు. ఈ ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హైకోర్టు ఆదేశానుసారం ఈ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు బాధితుడి మొబైల్ ఫోన్‌ను వెంటనే తిరిగి ఇవ్వాలని, నోటీసులో 3 రోజులలో గా వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువులో నిబంధనలు పాటించకపోతే అరెస్ట్ చేసే అవకాశముందని పోలీసులు హెచ్చరించారు. ఈ వ్యవహారం ఇబ్రహీంపట్నంలో చర్చనీయాంశంగా మారింది. పోలీసులు నోటీసులు ఇవ్వడానికి ఇంటికి వెళ్లగా వారు అందుబాటులో లేకపోవడంతో ఇంటికి నోటీసు అంటించి, హైదరాబాద్ ఇంటి వద్ద కూడా నోటీసులు అందించారు.



POLICE DEPARTMENT

Police Station House,
Ibrahimpatnam, FCC,
Dated 21.02.2026

Cr. No.119/IBP-PS/FCC/2026.

NOTICE
(U/SEC. 35(3) BNSS)

Please take notice that a reasonable complaint has been made, or credible information has been received, or a reasonable suspicion exists that you have committed a cognizable offence U/S 138, 140(3), 127(3), 128(1), 351(3), [illegible]

(Provide an Explanation within 3 days of receiving the notice)

Where you are at any time fail to comply with the terms of the notice, it shall be lawful for the Police Officer to arrest you for the offence mentioned in the notice.

To,
Sri Manchireddy Prashanth Reddy @ Bunty
S/o Kishan Reddy
Age: 41 Years, Occ: Business, Caste: OC-Reddy,
R/o Elimineedu Village, Ibrahimpatnam Mandal,
Rangareddy District, (Accused).

Sub-Inspector of Police,
Ibrahimpatnam PS, FCC

# దేవాలయ భూమిపై ఉద్రిక్తత

### మజీద్ పల్లి గ్రామంలో 2 ఎకరాల 20 గుంటల భూమి వివాదం

### ఇరు వర్గాలకు సమాన హక్కులు కల్పించాలని ముదిరాజుల డిమాండ్

### కనకదుర్గమ్మ, పోలేరమ్మ, నాంచారమ్మ గుడిలకు తాతముత్తాతల నుంచే పూజలు

### రెవెన్యూ అధికారుల సమగ్ర విచారణకు విజ్ఞప్తి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మజీద్ పల్లి గ్రామంలో దేవాలయ భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఖాతా 5022, సర్వే నెంబర్ 56/12/2లో ప్రభుత్వంగా కేటాయించిన 2 ఎకరాల 20 గుంటల భూమిపై హక్కుల అంశం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలోని గౌడ సంఘం నాయకులు ఇప్పటికే ఎల్లమ్మ గుడి నిర్మించుకోగా,మిగిలిన భూమిని దుర్గమ్మ గుడి కోసం కేటాయించారని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. దుర్గమ్మ గుడి నిర్మాణం కోసం స్థలం చదును చేసే సమయంలో ఒక పెద్ద ఈత చెట్టు, ఐదు చిన్న ఈత చెట్లు విరిగిపోయాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ స్థలంలో ఈత మొక్కలు నాటిన విషయం గ్రామస్తులకు తెలిసిందేనని, ఇప్పుడు భూమి మొత్తం గౌడ కులస్తులకే చెందుతుందంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. తమ తాతముత్తాతల కాలం నుంచే కనకదుర్గమ్మ, పోలేరమ్మ, నాంచారమ్మ గుడిలకు పూజలు నిర్వహిస్తున్నామని, గ్రామంలో ఇన్నాళ్లు అన్నదమ్ముల్లా కలిసి ఉన్నామని తెలిపారు. ఇప్పుడు దుర్గమ్మ గుడి నిర్మాణానికి ముందుకు వస్తే భూమి కోల్పోతామనే సాకుతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈత చెట్ల అంశంపై చేస్తున్న ఆరోపణలు అసత్యమని, మండల రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి ఇరు వర్గాలకు న్యాయం చేయాలని ముదిరాజులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగ మల్లయ్య, కల్వకుంట్ల బిక్షపతి,గుంటుక మహేష్,లింగ పాండు,చంద్రం, సురేష్,గుంటుక శంకర్,స్వామి, బాలరాజ్, తలారి స్వామి,రాము, శ్రీను,యాదగిరి, ఆంజనేయులు, సుధాకర్,రవి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన

### మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

### గామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**విజేత గజ్వేల్ :** ప్రజల సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామారకుంట గ్రామంలో చాకలి కవిత ఎల్లం ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగామాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి పాల్గొని దామారకుంట సర్పంచ్ పత్తి నర్సింలు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతురాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరుపేదల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పూర్వ స్నేహితులు



**విజేత, పినపాక :** పినపాక మండలం పోతూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పున్నం నాగమణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న 2006--07 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. తమ స్నేహితురాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె చికిత్స కోసం తమవంతుగా రూ.30,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన పూర్వ స్నేహితుల దాతృత్వానికి నాగమణి కృతజ్ఞతలు తెలిపారు. సంక్షోభ సమయంలో స్నేహబంధం నిలబెట్టిన ఈ యువకుల చర్య పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన నూతన పాలకవర్గం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన బ్యాగరి బాలమల్లు(45) అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న నూతన పాలకవర్గం సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ వార్డు సభ్యులు నీరుడి రాజు,కొండని కరుణాకర్,మ్యాకల శ్రీనివాస్,బోయిని మల్లేష్,దండు కరుణాకర్,చెక్కల వరలక్ష్మి స్వామి,ఊళ్లే లావణ్య యాదగిరి మరియు తోటి గ్రామపంచాయతీ సిబ్బంది ఉప్పరి ప్రభాకర్ ఆదివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి 21000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి ఉదార భావాన్ని టుకున్నారు.

# వారికి మళ్లీ ఎందుకీ ఆశలు?



వారికి తెలంగాణపై కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఆశలు కలుగలేదు. ఆశల మాట అట్లుంచండి, ఇటు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదు. ఆ విధమైన సాహసాలు, ఆశలు ఇక్కడ రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలయ్యాయి. ఆయన పాలనను ఏడాది పాటు చూసిన వెనుక రెండవ సంవత్సరం నడుస్తుండగా.

ఇక్కడ రెండవ సంవత్సరం వచ్చేసరికి అటు ఏపీలో చంద్రబాబు తిరిగి అధికారానికి వచ్చి కుదురుకోవటం మొదలైంది. ఆ విధంగా అక్కడి శక్తులకు, ఇక్కడి శక్తులకు కలిసి, రేవంత్ రెడ్డి కాలం తమకు తగిన అదనుగా తోస్తున్నది. దానితో ఇరువురు కలిసి,

తెలంగాణను పరోక్షంగా తమ అదుపులోకి తీసుకునేందుకు వ్యూహరచన చేసి అమలు జరుపుతున్నారు. తెలంగాణలోని చంద్రబాబు అనుకూల మీడియా ఇందులో తన పాత్ర తాను పోషిస్తున్నది. ఇక్కడ ఒక విషయం గుర్తించాలి. ఈ తరహా ఆశలు, వ్యూహాలు చంద్రబాబు వర్గాన్ని కేంద్రంగా చేసుకొని వారి చుట్టూ తిరుగుతున్నవే.

అక్కడి సామాన్య ప్రజలలో ఇటువంటి ఆలోచనలు కనిపించటం లేదు. అట్లాగే, కోస్తాంధ్ర ప్రాంతాన్ని మినహాయిస్తే రాయలసీమ, ఉత్తరాంధ్రలతో పాటు, గోదావరి సీమలోనూ దీనితో మమేకత ఏమీ లేదు. అనగా,

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును ఏ వర్గాలైతే శతవిధాలా వ్యతిరేకించి విఫలమయ్యాయో, తిరిగి వారికే ఈ ఆశలన్న మాట. ఒకసారి ఉద్యమకాలానికి వెళ్లి చూద్దాం. అప్పుడు ఇదే వర్గం తెలంగాణ ఏర్పాటును మనసా వాచా కర్మణా వ్యతిరేకించింది. అందుకు కారణం వారి ప్రయోజనాలని తెలిసిందే గనుక తిరిగి చెప్పుకోనక్కరలేదు. అయితే, వారి తరహా ప్రయోజనాలేవీ లేని ఉత్తరాంధ్ర, గోదావరి, రాయలసీమ వాసులు చివరికి కోస్తాంధ్రకు చెందిన బడుగు బలహీన వర్గాలవారు కూడా ఆ వ్యతిరేకతలో భాగం కాలేదు.

అక్కడ సృష్టి అయిన సమైక్యాంధ్ర ఉద్యమం కేవలం దోపిడీదారులైన ధనిక వర్గాల వారిదని వారికి అవగాహన కలిగింది. కనుకనే ఆ ఉద్యమంలో వారు భాగస్వాములు కాలేదు. అయినా, పాలకులకు, ధనికులకు రకరకాల బలాలు ఉంటాయి గనుక వాటిని ఉపయోగించి కృత్రిమ ఉద్యమపు గాలి బుడగ ఒకటి సృష్టించి, కొద్దికాలం కృత్రిమంగా నడిపారు. ఆ బుడగలోని గాలి త్వరలోనే దిగిపోతూ చివరికి పేలిపోయింది. ఇదంతా నా పర్యటనలలో కండ్లారా చూసిన విషయం. అంతేకాదు. తెలంగాణ ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటని ఆంధ్ర ప్రాంతంలోని వారికి, అంతకన్న ఎక్కువగా అప్పటికే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ జిల్లాలలో నివసిస్తున్న వారికి కొద్ది సంశయాలు ఏమైనా ఉంటే, అవి కేసీఆర్ పాలన మొదలైన స్వల్పకాలంలోనే సమసిపోయాయి.

ఆ సమాచారాలు ఆంధ్ర జిల్లాలకు రోజువారీగా చేరుతుండేవి. దీనంతటిలోని ఒక విశేషం, ఇక్కడి ఆంధ్రులకు, అక్కడి ఆంధ్రులకు కూడా కేసీఆర్ పాలన పట్ల ఆశ్చర్యంతో కూడిన సదభిప్రాయం కలగటం. తమకు కూడా అటువంటి పాలకుడుంటే బాగుండును కదా అనే మాట సర్వ సాధారణంగా మారింది. అప్పటికి కేసీఆర్ మొదటిసారి ప్రభుత్వాన్ని నడుపుతుండగా, ఆంధ్రలో నడుపుతున్న నాయకుడు ఉద్ధండునిగా ప్రచారం పొందిన అనుభవజ్ఞుడు.

ఈ విధమైన తేడాల వల్లనే ఆంధ్ర ప్రజలు రెండవ ఎన్నికలో చంద్రబాబును చిత్తుగా ఓడించి తెలంగాణలో కేసీఆర్ పార్టీకి మూకుమ్మడిగా ఓటు వేశారు. మొన్న మూడవసారి సైతం, చంద్రబాబు పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా హైదరాబాద్ ఆంధ్రులంతా కేసీఆర్‌ను బలపరిచారు. ఈ విధమైన ఉద్యమకాలం నేపథ్యాన్ని, వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన్ని సమీక్షిస్తే అర్థమయ్యేదేమిటి? మొదట 1956లో తెలంగాణను ఆక్రమించిన వారు, తర్వాత నుంచి ఒప్పందాలను ఉల్లంఘించినవారు, ఉద్యమాలను అణచివేసినవారు,

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు ఈ ప్రాంతాన్ని అంతర్గత వలసగా మార్చుకొని దోపిడీ చేసినవారు, రాష్ట్రం రాకుండా శతవిధాల ప్రయత్నించినవారు, ఏర్పడిన తర్వాత సైతం విభజన సమస్యలను మిగిల్చి ఇబ్బందులు పెడుతున్నవారు, తమ పూర్వకాలపు అనుచరుడు రేవంత్‌రెడ్డి అసమర్థతను, విధేయతను ఉపయోగించుకుంటూ తెలంగాణను తమ పరోక్ష జాగీరుగా మార్చుకొనజూస్తున్న వారు అందరిదీ ఒకే జాతి, అదే వారసత్వం. మెర్కంటైల్ ఇంపీరియలిజం, భౌగోళిక వలసవాదం, సామ్రాజ్యవాదం, నయా వలసవాదం, ఆర్థిక-సాంకేతిక శాస్త్ర వలసవాదం, తర్వాత ట్రంప్ కాలపు టారిఫ్ వలసవాదం వలె, ఈ వర్గపు దోపిడీదారులు బహు రూపాలలో అవతరిస్తూ జాగీర్లు నడుపజూస్తుంటారు.

కానీ, ఈ వర్గాల వెంట సామాన్య ప్రజలుండరు. ప్రస్తుతం చంద్రబాబు సాగిస్తున్న నయా జాగీర్ చాణక్యంలోనూ తన వెంట ఇక్కడి సామాన్య ఆంధ్రులు గాని, అభివృద్ధినీ, ప్రశాంత జీవనాన్ని, తెలంగాణ ప్రజలతో ప్రేమపూర్వక సంబంధాల కొనసాగుదలను కోరుకునేవారు గానీ లేరు. ఆ విధంగా చంద్రబాబు ఒక ఒంటరి. ఇతరత్రా తన వర్గానికే చెందినప్పటికీ తన వలె ఆలోచించని వారు అనేకులు గనుక ఆ విధంగానూ ఒంటరి.

తనతో చేయి కలిపితే వచ్చేదీ పోయేదీ లేదు గనుక 'చేయి కలిపే చూద్దాము రామా హరీ' అనుకునే సినిమా నట నాయకుని భాగస్వామ్య ప్రయోజనం శూన్యం గనుక అట్లానూ ఒంటరి. తెలంగాణలో చంద్రబాబుతో పొత్తు నిప్పును ముట్టుకోవటమేనని బీజేపీకి తెలుసు గనుక ఆ విధంగానూ ఒంటరి. చివరికి తన వెంట నిజంగా నిలిచేది తన సామంత మీడియా మాత్రమే.

సామ్రాజ్యవాద చరిత్రలోనే కాదు, అంతర్గత వలసల చరిత్రలోనూ ఆసక్తికరమైన పరిస్థితి ఒకటి కనిపిస్తుంది. దోపిడీదారులు తమ ఓటమిని ఓడిన తర్వాత కూడా అంగీకరించరు. ఆ కొత్త స్థితిని స్వీకరించి అందుకు అనుగుణంగా వ్యవహరించరు. తమ దోపిడీ ప్రయత్నాలు సాగిస్తూనే ఉంటారు. అందుకు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తుంటారు. తమ వల్ల కలిగిన, కలుగుతున్న, కలగగల హానిని సదరు ప్రజలు గ్రహించినట్టు, దానిని ఎంతమాత్రం ఆమోదించటం లేదన్నట్టు తెలిసి కూడా తమ ప్రయత్నాలు ఆపరు. చంద్రబాబు విషయమే చూద్దాం.

ఆయన ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించినపుడు, తర్వాత విభజన సమయంలో ఏమేమి చేశారన్న చరిత్ర అందరికీ తెలిసిందే గనుక ఇక్కడ గుర్తుచేయనక్కరలేదు. కాని విభజన చట్టంలో ఉన్న ప్రకారం తెలంగాణకు రావలసిన వాటికి, తర్వాత తను ఐదేండ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సమస్యలు సృష్టించారు. వాటిలో అనేకం ఈ పదకొండేండ్లు గడిచిన తర్వాత కూడా మిగిలే ఉండటాన్ని బట్టి ఆయన స్వభావం ఏమిటో గ్రహించవచ్చు.

అదంతా చాలదన్నట్టు, ఏపీలో మళ్లీ అధికారానికి వచ్చినాక గత ఏడాదిగా కూడా తెలంగాణకు నష్టం కలిగించి తాము లాభపడేందుకు కొత్త విధాలుగా ప్రయత్నిస్తున్నారు. అందుకు సరికొత్త ఉదాహరణ బనకచర్ల.

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కొనసాగుతుండి ఉంటే బనకచర్ల ప్రతిపాదన చేసేందుకైనా చంద్రబాబు సాహసించేవారా? ఆ ప్రతిపాదన వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఎంతటిదో ఆయనకు తెలియనిది కాదు. అయినప్పటికీ ఏ నష్టమూ లేదని నమ్మబలుకుతూ ఆ ప్రతిపాదనను ముందుకు తోసే ప్రయత్నం చేస్తున్నారంటే అందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, పైన అనుకున్నట్టు తెలంగాణలో కేసీఆర్ అధికారంలో లేకపోవటం. రెండు, తన మద్దతుపై ఆధారపడిన కేంద్ర ప్రభుత్వం. మూడు, తనకు సహచరుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ ముఖ్యమంత్రి కావటం. ఇవిగాక మరొక పరిస్థితి కూడా ఆయనకు కలసివస్తున్నట్టు తోస్తున్నది.

అది, కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ఇటువంటి విషయాలపై శ్రద్ధ లేకపోవటం. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఇటువంటి నష్టాలు జరిగితే ప్రజలలో అప్రతిష్ట పాలై తమ పార్టీకి కూడా నష్టం జరుగుతుంది. అటువంటప్పుడు తమ ముఖ్యమంత్రిని కట్టడిచేయాలి. కానీ, ఆ పనిచేయటం లేదు. తమకు కావలసిందల్లా ఇక్కడ అధికారంలో ఉండటం, తద్వారా పలురకాల లాభాలు పొందటం. రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ ముఖ్యులకు కూడా ఇదే పరమ లక్ష్యంగా మారినట్టు కనిపిస్తున్నది. ఇక్కడి పరిస్థితులను ఏఐసీసీ నాయకత్వానికి వివరించి జాగ్రత్తలు చెప్పవలసిన పార్టీ పరిశీలకురాలు ఒక అసమర్థ సజ్జనురాలి వలె రుజువు చేసుకుంటున్నారు.

ఇక్కడి మేధావులు అనబడే వారిలో పలువురు తమ తమ స్వీయ కారణాలతో మౌనదీక్షలు చేస్తున్నారు. చంద్రబాబును ఒక నెగెటివిస్ట్ సూక్ష్మబుద్ధిగా మనం అంగీకరించవలసి ఉంటుంది. పైన వివరించుకున్న పరిస్థితులను సాకల్యంగా సమీక్షించుకున్న ఆయన, తెలంగాణను తన వర్గపు నయాజాగీర్‌గా మార్చుకునేందుకు ఇదే సానుకూల సమయమన్న అంచనాకు వచ్చినట్టు స్పష్టమవుతున్నది. ఎప్పుడైనా ఇటువైపు ఉండే బలహీనతలు అటువైపు బలమవుతాయి.

కానీ, సరిగ్గా ఇక్కడనే చంద్రబాబు, ఆయన వర్గం, వారి మీడియా పెద్ద పొరపాటు చేసింది. కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేకపోయినా ఏ మాత్రం చెక్కుచెదరని సజీవశక్తినీ, క్రియాశీలతనూ, అంతే ముఖ్యంగా తెలంగాణ ప్రజల చైతన్యాన్ని, పోరాట శక్తిని తప్పుగా అంచనా వేశారు.

ఉద్యమకాలంలో వేసిన తప్పుడు అంచనా వంటిదే ఇది కూడా. ఆ నాటి తప్పుడు అంచనా నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఎటువంటి పాఠాలు నేర్చుకోకపోవటం గమనించదగినది. బనకచర్ల అంశం ఉదాహరణకు పేర్కొంటున్నప్పటికీ అటువంటి అజెండాలు, రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నవి, సహకరిస్తున్నవి ఇంకా ఉన్నాయి. ఆయన ఇంకా పాలించే మూడున్నరేండ్లలో మరిన్ని ముందుకు వస్తాయి. అందువల్ల తెలంగాణ ప్రజలు, యువకులు, ఇంకా మిగిలిన మేధావి వర్గాలు నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరం. అలా ఉన్నప్పుడు వారిని ఏ శక్తీ ఎదుర్కొనజాలదు.

# గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు.. సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### తేనె..

గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

### హెర్బల్ టీలు..

గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి. ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగా పనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడా గొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

### పుదీనా ఆకులు..

పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

# డయేరియాకు నెలవు.. వర్ష రుతువు



రుతువుల్లో మార్పులతో కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి. వానకాలంలో కలుషితమైన నీళ్లు, ఆహారం కారణంగా డయేరియా, కలరా లాంటి వ్యాధులు వ్యాపిస్తుంటాయి. పరిశుభ్రత పాటిస్తుండటం, జీవన ప్రమాణాలు పెరగడంతో కలరా అంతగా ప్రబలడం లేదు. దీనికి భిన్నంగా డయేరియా మాత్రం ఏడాదంతా ప్రబలే అవకాశం ఉన్నా, వర్ష రుతువులో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వానకాలంలో పరిసరాల్లో నీళ్లు నిల్వడం వల్ల ఇన్ఫెక్షన్లు కలిగించే సూక్ష్మక్రిముల పెరుగుదలకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సీజన్‌లో కలుషితమైన నీళ్లు, అపరిశుభ్రమైన ఆహారం కారణంగానే డయేరియా అధికంగా వస్తుంది. దీని బారినపడితే రోజుకు మూడు నాలుగుసార్లకంటే ఎక్కువగా మల విసర్జనకు వెళ్లడం, నీళ్ల విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు డయేరియా రెండు వారాల వరకు పీడిస్తుంది. దీన్ని అక్యూట్ డయేరియా అంటారు. 15 రోజుల కంటే ఎక్కువగా ఉంటే దాన్ని క్రానిక్ (దీర్ఘకాలిక) డయేరియా అని పిలుస్తారు. దీన్ని శరీరంలో మరిన్ని లోలోపలి సమస్యలకు సంకేతంగా భావించాలి. డయేరియా ఇన్ఫెక్షస్, ఇన్‌ఫ్లమేటరీ అని రెండు రకాలు. వైరస్, ప్రొటోజోవా లాంటి సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షస్ డయేరియా బ్యాక్టీరియా కలుగుతుంది. పొట్టలో ఇన్‌ఫ్లమేషన్ వల్ల, కొన్నిసార్లు ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ లాంటి దీర్ఘకాలిక పేగు సంబంధ వ్యాధుల వల్ల ఇన్‌ఫ్లమేటరీ డయేరియా కలుగుతుంది.

### ఎవరికి ముప్పు?

డయేరియా అన్ని వయసుల వారికి వస్తుంది. అయితే, పదేళ్లలోపు పిల్లలు, యాభై ఏళ్లు దాటిన పెద్దల్లో తీవ్రత, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలికంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లు, హెచ్ఐవీ, గుండెజబ్బులు, స్టెరాయిడ్స్ లాంటి ఇమ్యునో సప్రెసివ్ మందులు వాడుతున్న వాళ్లు తీవ్రమైన డయేరియా బారినపడే ప్రమాదం ఉంది. ఇలాంటి వాళ్లలో ఓ మోస్తరు డయేరియా వచ్చినా డీహైడ్రేషన్, జబ్బు పడటం లాంటివి తొందరగా జరిగిపోతుంటాయి. వీరికి సత్వర వైద్య సహాయం అవసరం.

### నివారణ ఇలా..

ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తినే తిండి, తాగే నీళ్ల పట్ల జాగ్రత్తగా ఉండటం వానకాలంలో డయేరియా నివారణకు మేలైన మార్గాలు. ఇంకొన్ని చిట్కాలు కూడా అనుసరించాలి.

బయటి తిండికి, ముఖ్యంగా ఎక్కువ సమయం పాటు నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉండాలి.

కాచిన నీళ్లు, ఫిల్టర్ చేసిన నీళ్లు మాత్రమే తాగాలి.

చల్లటి, నిల్వ ఆహారాల కంటే వేడిగా, తాజాగా ఉన్నవి ఎంచుకోవాలి.

పానీపూరీ లాంటి వీధితిండ్లు అసలే తినకూడదు.

వ్యక్తిగత శుభ్రత, వంటగది పరిశుభ్రత చాలా ముఖ్యం.

చికిత్స పద్ధతులు

డయేరియా చాలావరకు కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుంది. చికిత్సలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవడమే ప్రధాన అంశం. ఓఆర్ఎస్, బటర్‌మిల్క్, ఇతర ఫ్లూయిడ్లను తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. త్వరగా కోలుకుంటారు. డయేరియా ఉన్నప్పుడు ఫైబర్, కొవ్వులు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకపోవడం మంచిది. మామూలు డయేరియాకు అయితే రక్త పరీక్ష, మల పరీక్షల అవసరం ఉండదు. కానీ తీవ్రమైన డయేరియా, ఇతర సమస్యలు ఉన్నప్పుడు ఈ పరీక్షలు అవసరం కావచ్చు.

డాక్టర్ దగ్గరికి ఎప్పుడు?

తీవ్రమైన కడుపునొప్పి

విపరీతమైన జ్వరం

మలం జిగురుగా ఉండటం, రక్తం పడటం

దీర్ఘకాలికంగా వాంతులు

డయేరియా లక్షణాలు 3-4 రోజులైనా తగ్గకుంటే వైద్యుణ్ని సంప్రదించాలి.

# బీట్‌రూట్ ఉడికించినదా? పచ్చిదా? ఎలా తింటే.. ఆరోగ్యానికి మంచిదంటే..




దుంప కూరల్లో బీట్‌రూట్ ఒకటి. దీనిని రక్తహీనతతో బాధపడేవారు బీట్‌రూట్ ని తినడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ బీట్‌రూట్‌ను తినే ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అయితే బీట్ రూట్ ని ఎలా తినాలో తెలుసా..! ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ దేనిని తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసా? దీనిని తినే ముందు బీట్ రూట్ ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.. శరీరానికి అవసరమైన పోషకాలు ఇచ్చే కూరగాయలలో బీట్‌రూట్ ఒకటి. దీనిని కోసినప్పుడు ఎర్రగా ఉండి.. చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. అయితే దీనిని తినడానికి ఎవరు అంతగా ఇష్టపడరు. దీన్ని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఫోలేట్, ఐరన్, పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్న దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అయితే ఆరోగ్యానికి బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదో తెలుసా..

### ఉడికించిన బీట్‌రూట్ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌ను ఉడికించి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్ ఉడికించినప్పుడు.. దాని ఫైబర్ మృదువుగా ఉంటుంది. అందువల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. గుండె ఆరోగ్యం, ఆక్సిజన్, కండరాల పనితీరుకు మద్దతు ఇచ్చే పొటాషియం, ఐరెన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు లభించేందుకు బీట్ రూట్ ని ఉడికించడం మంచిది. ఉడికించిన బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన నైట్రేట్లు లభిస్తాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్త ప్రవాహాన్ని పెంచుతుంది.

### పచ్చి బీట్‌రూట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిలోని ఫోలేట్ కణాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌ను పచ్చిగా తినడం వల్ల దాని యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌ల కారణంగా వాపు తగ్గుతుంది.పచ్చి బీట్‌రూట్ చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

### ఉడికించిన బీట్‌రూట్, పచ్చి బీట్‌రూట్: ఆరోగ్యానికి ఏది మంచిది?

ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదనే సందేహం ఉంటే.. పచ్చి బీట్‌రూట్ శరీరానికి విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సహా మరిన్ని పోషకాలను అందిస్తుంది. ఉడికించిన బీట్‌రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు.

## ఇండిగో బంపర్ ఆఫర్.. బస్ ఛార్జీ ధరకే ఫ్లైట్‌టికెట్..ధర తెలిస్తే ఎగిరిగంతేస్తారు!




విమానంలో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు ఇండిగో సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. అత్యంత తక్కువ ధరకే ఫ్లైట్ జర్నీని అందిచేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే తమ ప్రయాణికుల కోసం ప్రత్యేక మాన్‌సూన్ సేల్ ను ప్రకటించింది.ఈ సేల్‌లో దేశీయ విమాన ప్రారంభ టికెట్ ధరను రూ.1499లకే అందించనుంది. ప్రతి ఒక్కరికి విమానం ఎక్కాలి, అందులో ప్రయాణించాలనే కోరిక ఉంటుంది. కానీ తమ ఆర్థిక, పరిస్థితులు, అధికంగా ఉండే విమాన టికెట్ల ధరల కారణంగా వారి కోరికలను అక్కడే వదిలేసుకుంటారు. అయితే ఇలాంటి వారి కోసమే ఇండిగో విమానయాన సంస్థ ఒక ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. ఈ ఆఫర్ ద్వారా విమానంలో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు అత్యంత తక్కువ ధరలకు ఫ్లైట్ జర్నీని అందించనుంది. ఇందులో భాగంగానే ఇండిగో సంస్థ తన ప్రయాణికుల కోసం ప్రత్యేక మాన్‌సూన్ సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్‌లో దేశీయ విమానయాన ప్రారంభ టిక్కెట్ ధరను రూ. 1,499కే అందించనుంది. ఇక విదేశాలకు ప్రయాణించే విమాన ప్రారంభ టిక్కెట్ ధరను రూ. 4,399 పేర్కొంది. తక్కువ ధరలో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఈ ఆఫర్ ఒక సువర్ణావకాశమని ఇండిగో సంస్థ తెలిపింది

**ఇండిగో మాన్‌సూన్ సేల్ వివరాలు..**

ఈ ప్రత్యేక మాన్‌సూన్ సేల్ జూలై 15 నుండి ప్రారంభమై.. జూలై 18 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ మాన్‌సూన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన ప్రయాణికులు జూలై 22 నుంచి సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణాలు సాగించవచ్చు. అయితే ఇండిగో సంస్థ టిక్కెట్లతో పాటు మరిన్ని ఆఫర్లను కూడా ప్రకటించింది. ఇందులో ప్రయాణికులు ఎక్స్ట్రా లెగ్‌రూమ్ సౌకర్యం కోసం 'ఇండిగో స్ట్రెచ్'ను రూ. 9,999 నుండి అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

**ఇండిగో ఇతర ఆఫర్లు కూడా చూడండి.**

అంతేకాకుండా డొమెస్టిక్, అంతర్జాతీయ ప్రయాణాలకు ప్రీ-పెయిడ్ ఎక్స్ట్రా లగేజీపై 50 శాతం వరకు తగ్గింపు ప్రకటించింది. దేశీయ విమానాల్లో ఎక్స్ట్రా లెగ్‌రూమ్ ఉన్న ఎక్స్‌ఎల్ సీట్లును రూ. 500 (అదనంగా) నుంచే అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో పాటు అదనంగా, ఎంపిక మార్గాల్లో 6% ఫ్రైమ్, 6% సీట్ సేవలకు 30 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. ఈ మాన్‌సూన్ సేల్ ఆఫర్లను ఇండిగో విమానయాన సంస్థ అధికారిక వెబ్‌సైట్, లేదా మొబైల్ యాప్, టిక్కెట్ కౌంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ సేల్‌తో ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో మెరుగైన ప్రయాణాన్ని ఇండిగో సంస్థ అందించనుంది.

## ఇక ఈ పొరపాట్లు చేస్తే ఫాస్టాగ్‌లు బ్లాక్‌లిస్ట్‌లోకి.. NHAI సంచలన నిర్ణయం




వాహన యజమానులు తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను విండ్‌స్క్రీన్‌పై సరిగ్గా అతికించకపోవడం వల్ల టోల్ బూత్‌ల వద్ద రద్దీ, తప్పు ఛార్జ్‌బ్యాక్‌లు, టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేయడం మొదలైన వాటి ద్వారా ఇది మొత్తం టోలింగ్ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో.. చాలా మంది వాహనాలు టోల్‌గేట్ వద్దకు రాగానే ఫాస్టాగ్ పని చేయవు. ఫాస్ట్ ట్యాగ్ మీ కారు విండ్ స్క్రీన్ కు అతికించారా? లేదా అనేది నిర్ధారించుకోవాలి. మీరు హైవే టోల్ బూత్ లకు వెళ్ళినప్పుడు స్కానింగ్ చేస్తున్నప్పుడు ఫాస్టాగ్ సరిగ్గా పని చేయకుంటే ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటి ఫాస్ట్‌ట్యాగ్‌లను బ్లాక్ లిస్ట్‌లో చేర్చనున్నారు అధికారులు. ప్రభుత్వం అలాంటి నియమాన్ని రూపొందించింది. ఇటీవల విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వదులుగా ఉన్న ఫాస్ట్ ట్యాగ్ లను బ్లాక్ లిస్ట్ చేయాలని నిర్ణయించింది. సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్ లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాల్సి ఉంటుంది. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ, కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదని గుర్తించారు అధికారులు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే 'లూజ్ ఫాస్టాగ్'గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. అంతేగాక, కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది.

## రైలు ప్రయాణికులకు శుభవార్త.. జనరల్ బోగీలపై రైల్వే సంచలన నిర్ణయం.. ఇక కష్టాలకు చెక్



ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా.. రైళ్లలో సీట్ల విషయంలో రైల్వే మంత్రిత్వ శాఖ త్వరలో ఒక పెద్ద నిర్ణయం తీసుకోవచ్చు. ప్రతి అన్‌రిజర్వ్ కోచ్‌లో 150 టిక్కెట్లను మాత్రమే జారీ చేసే పథకంపై రైల్వేలు కృషి చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా పరీక్షలు జరుగుతున్నాయి. త్వరలో ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు.నివేదిక ప్రకారం.. ప్రతి కోచ్‌లో టిక్కెట్ల సంఖ్య పరిమితం చేయనుంది రైల్వే. అంటే 150 టిక్కెట్ల తర్వాత అదనపు టిక్కెట్లు అందుబాటులో ఉండవు. ఇది కాకుండా రైలులో రద్దీని తగ్గించడానికి వేచి ఉండటానికి కోచ్‌లలో మొత్తం సీట్లలో 60 శాతం, స్లీపర్ కోచ్‌లలో అందుబాటులో ఉన్న మొత్తం సీట్లలో 30 శాతం ఉంచాలని రైల్వేలు గతంలో నిర్ణయించాయి. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, స్టేషన్‌లో రద్దీని తగ్గించడానికి కూడా ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం ఇది పరీక్ష దశలోనే ఉంది. ఈ నిర్ణయం వెనుక ఫిబ్రవరి 2025లో నిర్వహించిన ఒక సర్వే కూడా ఉంది. దీనిలో ప్రయాణికులు స్టేషన్‌లో రద్, అసౌకర్యం గురించి ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, రైల్వేలు ఈ కొత్త నియమాన్ని రూపొందించాయి. స్టేషన్‌లో ఈ వ్యవస్థను అమలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. టికెట్ కౌంటర్ల వద్ద రద్దీని నియంత్రించడానికి అదనపు సిబ్బందిని నియమించడం జరుగుతుంది. అలాగే నోటీసు బోర్డులు, ప్రయాణికులకు అవగాహన కల్పించడానికి ప్రకటనలు ఉపయోగించబడతాయి. తద్వారా ఈ నియమాన్ని సరిగ్గా అమలు చేయవచ్చు.

**ప్రయాణికులకు సౌకర్యాలు:** ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా స్టేషన్‌లో గందరగోళాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారుస్తుందని రైల్వేలు విశ్వసిస్తున్నాయి.

## 2 నెలల పాటు రీఛార్జ్ చేయాల్సిన అవసరం లేదు.. ఉత్తమ ప్లాన్స్!
















బీఎస్‌ఎన్‌ఎల్ తక్కువ ధరల్లో రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. ప్రైవేట్ టెలికాం కంపెనీల రీఛార్జ్ ధరలు పెరిగిన తర్వాత లక్షలాది మంది వినియోగదారులు బీఎస్‌ఎన్‌ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఎలాంటి ధరలను పెంచకుండా 4జీ, 5జీ సేవలను అందుబాటులోకి తీసుకువస్తోంది..

ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌లను ఖరీదైనవిగా మార్చినప్పటి నుండి ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం కంపెనీ మిలియన్ల మంది వినియోగదారులకు ఇష్టమైన టెలికాం కంపెనీగా మారింది. ప్రభుత్వ టెలికాం కంపెనీలు ఎల్లప్పుడూ తమ బడ్జెట్-స్నేహపూర్వక ప్లాన్‌లకు ప్రజాదరణ పొందాయి.

ఇప్పుడు తన కస్టమర్ల కోసం రెండు గొప్ప వార్షిక ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఇవి డేటా, అపరిమిత కాలింగ్, రోజువారీ సదుపాయాలతో చాలా తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఈ ప్లాన్‌ల ధర రూ.1,515, రూ. 1,499. ఇందులో మీ సగటు నెలవారీ ఛార్జీ కేవలం రూ. 127.

రూ.1,515 ప్లాన్: ఈ ప్లాన్‌లో మీరు ఒక సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. అంటే పూర్తి 365 రోజులు. అలాగే ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2% హై-స్పీడ్ డేటాను పొందుతారు. ఇది మాత్రమే కాకుండా, ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం, రోజుకు 100 లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో ఎలాంటి %ఙు% సబ్‌స్క్రిప్షన్ లేనప్పటికీ, వినియోగదారులు ఏడాది పొడవునా మొత్తం 720% డేటాను పొందుతారు.

ఈ రూ.1,515 ప్లాన్‌ను 12 నెలలుగా విభజిస్తే నెలవారీ ఖర్చు కేవలం రూ.126.25 అవుతుంది. అంటే దాదాపు రూ.127 చెల్లించడం ద్వారా మీరు ఒక సంవత్సరం పాటు రీఛార్జ్ ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చు. మీరు ప్రతి నెలా రీఛార్జ్ చేయడం కష్టంగా భావిస్తే, నిరంతర కాలింగ్, ఇంటర్నెట్ ప్రయోజనాలను కోరుకుంటే ఇది మీకు ఉత్తమ రీఛార్జ్ ప్లాన్ కావచ్చు. రూ.1,499 ప్లాన్: ఈ ప్లాన్‌లో మీరు 336 రోజులు చెల్లుబాటు పొందుతారు. అంటే ఒక సంవత్సరం కన్నా కొంచెం తక్కువ. అలాగే ఈ ప్లాన్ మొత్తం 24% డేటాను అందిస్తోంది. కానీ ఇది మొత్తం చెల్లుబాటు వరకు ఉంటుంది. అంటే, మీరు ప్రతిరోజూ కాకుండా మొత్తం మీద 24జీబీల డేటా మాత్రమే పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తోంది. అలాగే రోజుకు 100 సౌకర్యాన్ని కూడా పొందుతార

## అనంత అంబానీ వద్ద ఎలాంటి లగ్జరీ కార్లు ఉన్నాయి..? ధర ఎంతో తెలిస్తే బిత్తరపోతారు



సంపన్న అంబానీ సంతానంలో అతి పిన్న వయస్కుడైన అనంత్ అంబానీ తన విలాసవంతమైన వాహనాల సేకరణ అంతా ఇంతా కాదు. భారతదేశపు అత్యంత సంపన్న వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీకి చిన్న కుమారుడు అనంత అంబానీ. ఇతని వద్ద లగ్జరీ కార్లు ఉన్నాయి. వాటి ధర తెలిస్తే ఎవరైనా బిత్తర పోవాల్సిందే.. ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ రాధిక మర్చంట్ వివాహం చాలా సంచలనం సృష్టించింది. అంబానీ కుటుంబ కుమారుడికి చాలా ఖరీదైన కార్ల సేకరణ ఉంది. అతని కార్ల సేకరణలో చాలా లగ్జరీ కార్లు ఉన్నాయి. ఈ కార్ల పేర్లు ఏమిటో తెలుస్నుందాం.

**రోల్స్ రాయిస్ కుల్లినన్:** అనంత్ అంబానీ వద్ద రోల్స్-రాయల్ కల్లినన్ బ్లాక్ బ్యాడ్జ్ ఉంది. దీని ధర రూ. 6.95 కోట్లు. ఈ లగ్జరీ కారును అవసరాలకు తగినట్లుగా మార్చుకోవచ్చు ఇది ఈ కారు ధరను మరింత పెంచుతుంది.

**మెర్సిడెస్-బెంజ్ ఎస్ క్లాస్:** మెర్సిడెస్-బెంజ్ ఎస్ క్లాస్ ఒక గొప్ప విలాసవంతమైన కారు. ఈ కారులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఈ కారు లోపలి భాగంలో అనేక అధునాతన లక్షణాలు ఉన్నాయి. ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.77 కోట్ల నుండి ప్రారంభమై రూ. 1.86 కోట్ల వరకు ఉంటుంది.

**రేంజ్ రోవర్ వోగ్:** రేంజ్ రోవర్ వోగ్ 2996 6-సిలిండర్ ఇన్‌లైన్, 4-వాల్వ్, ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 5,500 వద్ద 394 శక్తిని, 2,000 వద్ద 550 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ధర రూ. 2.26 కోట్లు.

**మెర్సిడెస్-బెంజ్ 63 :** మెర్సిడెస్-బెంజ్ 6 దాని శక్తివంతమైన పనితీరుకు ప్రసిద్ధి చెందింది. ఈ మెర్సిడెస్-బెంజ్ కారు 3982 సిసి ఇంజిన్‌ను కలిగి ఉంది. ఈ కారులో ఐదుగురు కూర్చునే సామర్థ్యం ఉంది. ఈ కారు ధర రూ. 2.45 కోట్ల నుండి ప్రారంభమై రూ. 3.30 కోట్ల వరకు ఉంటుంది.

**బీఎండబ్ల్యూ ఐ8:** 8 అనేది ఆటోమోటివ్ ఆవిష్కరణలపై ఆధారపడిన కారు. ఈ కారు డిజైన్ చాలా అద్భుతంగా ఉంది. అలాగే, ఈ కారులో హైబ్రిడ్ టెక్నాలజీని ఉపయోగించారు. ఈ కారు ధర రూ. 2.14 కోట్లు.

**రోల్స్ రాయిస్ ఫాంటమ్ డ్రాప్‌హెడ్:** రోల్స్ రాయిస్ ఫాంటమ్ డ్రాప్‌హెడ్ కూపేలో 6749 సిసి ఇంజిన్ ఉంది. ఈ ఇంజిన్ 460 బిహెచ్‌పి పవర్, 720 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు 15 కలర్ వేరియంట్లలో వస్తుంది. ఈ రోల్స్ రాయిస్ కారు ధర రూ. 6.83 కోట్లు.

## మీకు ఎస్‌బీఐ, కోటాక్ బ్యాంక్‌లో అకౌంట్ ఉందా?

# ఈ రోజుల్లో బ్యాంకింగ్ సేవలు బంద్!




యూపీఐ లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా.. మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో ఖాతా ఉంటే ఈ వార్త మీకోసమే. నిర్వహణ కారణంగా రెండు బ్యాంకులు తమ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను తాత్కాలికంగా మూసివేయనున్నాయి. దీని కారణంగా మీరు కొంతకాలం ఈ సేవలను ఉపయోగించలేరు.

ప్రభావిత సేవలలో (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్), ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్ , రిటైల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ , రియల్-టైమ్ (గ్రాస్ సెటిల్‌మెంట్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ వంటి డిజిటల్ సేవలు ఉన్నాయి. ఈ డిజిటల్ సేవలన్నీ జూలై 16, 2025న తెల్లవారుజామున 1:05 నుండి 2:10 గంటల మధ్య తాత్కాలికంగా అందుబాటులో ఉండవు.

అయితే ఈ కాలంలో వినియోగదారులు యూపీఐ లైట్‌ను ఉపయోగించాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక ఖాతా నుండి ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. ఈ సేవలు మధ్యాహ్నం 2:10 గంటలకు తిరిగి ఉపయోగించడానికి అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా మీరు యాప్‌ను తెరవాలి. యాప్‌ను తెరిచిన తర్వాత మీరు యాక్టివేట్ లైట్ ఎంపికను చూస్తారు. ఈ ఎంపికపై క్లిక్ చేసి అవసరమైన సమాచారాన్ని పూరించడం ద్వారా మీరు లైట్‌ను యాక్టివేట్ చేయవచ్చు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవలు ఎప్పుడు మూసి ఉంటాయి?

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, మీకు కోటక్ బ్యాంక్‌లో బ్యాంక్ ఖాతా ఉంటే జూలై 17, 18 తేదీలలో మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా ద్వారా లావాదేవీలు ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. జూలై 20, 21 తేదీలలో నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. అలాగే జూలై 20,21 తేదీలలో చెల్లింపు గేట్‌వే సేవ ఉదయం 12 నుండి ఉదయం 3 గంటల వరకు పనిచేయదు. మీకు ఏదైనా ముఖ్యమైన లావాదేవీ ఉంటే ముందుగానే చేయండి.

# వర్షాకాలంలో కాళ్ళకు ఫంగల్ ఇన్ఫెక్షన్.. ఈ టిప్స్?తో సమస్య దూరం..







వర్షాకాలంలో మీరు నడుస్తున్న సమయంలో ఒక్కోసారి బురద వంటి ప్రదేశాల్లో కాళ్ళు పెట్టాల్సి వస్తుంది. దీని కారణంగా ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. మీ కాళ్ళను జాగ్రత్తగా చూసుకోవడానికి, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించడానికి వాటిని శుభ్రంగా, పొడిగా ఉంచడం చాల ముఖ్యం. వర్షం వేళా కాళ్ళని ఫంగల్ ఇన్ఫెక్షన్ నుంచి కాపాడటానికి ఉపయోగపడే చిట్కాలు గురించి ఈరోజు తెలుసుకుందామా మరి..

**కాళ్ళను శుభ్రపరచడం:** ప్రత్యేకించి వర్షంలో తడిసిన తర్వాత ప్రతిరోజూ తేలికపాటి సబ్బు, గోరువెచ్చని నీటితో మీ కాళ్ళను కడగాలి. ఇలా చేయడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఇతర సమస్యలు రాకుండా మీ కాళ్ళను కాపాడవచ్చు.

**కాళ్ళను ఆరబెట్టడం:** మీ కాళ్ళు, పాదాలను, ముఖ్యంగా కాలి వేళ్ల మధ్య, మృదువైన టవల్ ఉపయోగించి పూర్తిగా ఆరబెట్టండి. ఇలా చేస్తే కళ్ళలో నీరు నిలిచిపోకుండా ఉంటుంది. దీంతో ఫంగల్ ఇన్ఫెక్షన్ ముందుగానే అరికట్టవచ్చు.

**మాయిశ్చరైజింగ్:** మీ చర్మాన్ని హైడ్రేట్?గా ఉంచడానికి తేలికైన, జిడ్డు లేని మాయిశ్చరైజర్ రాయండి. ముఖ్యంగా మీకు చెమట పట్టే పాదాలు ఉంటే, అదనపు తేమను పీల్చుకోవడానికి యాంటీ ఫంగల్ పౌడర్ వాడండి.

**గోళ్ల సంరక్షణ:** మీ కాలి గోళ్ల కింద మురికి, చెత్త పేరుకుపోకుండా ఉండటానికి వాటిని క్రమం తప్పకుండా కత్తిరించండి. ఇలా చెయ్యకపోతే గోళ్లలో మురికి పేరుకుపోయి కాళ్ళలో ఫంగల్ ఇన్ఫెక్షన్ సమస్యలు కారణం అవుతుంది.

**చెప్పులు లేకుండా నడవకండి:** తడి ప్రాంతాలలో చెప్పులు లేకుండా నడవకండి, ఎందుకంటే ఇది మీ పాదాలకు శిలీంధ్రాలు, బ్యాక్టీరియా పేరుకుపోతుంది. ఏవైనా కోతలు లేదా గీతలు ఉంటే వెంటనే యాంటీసెప్టిక్, బ్యాండేజ్?తో సరిచేయండి.

# రోజు రాత్రి నిద్రకు ముందు రెండు వెల్లుల్లి రెబ్బలు తిన్నారంటే..



వర్షా కాలంలో ఆరోగ్య సమస్యలను నివారించడానికి మనం ముందుగానే సిద్ధంగా ఉండాలి. లేదంటే ఆస్పత్రుల చుట్టూ తిరగవల్సి ఉంటుంది. ఇలాంటి సమయాల్లో మాత్రలను ఆశ్రయించే బదులు, ఇంట్లో లభించే పదార్థాలను ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అటువంటి ఆహారాల జాబితాలో వెల్లుల్లి.. వర్షాకాలంలో వివిధ రకాల సీజనల్ వ్యాధులు దాడి చేస్తాయి. ఇలాంటి ఆరోగ్య సమస్యలను నివారించడానికి మనం ముందుగానే సిద్ధంగా ఉండాలి. లేదంటే ఆస్పత్రుల చుట్టూ తిరగవల్సి ఉంటుంది. ఇలాంటి సమయాల్లో మాత్రలను ఆశ్రయించే బదులు, ఇంట్లో లభించే పదార్థాలను ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అటువంటి ఆహారాల జాబితాలో వెల్లుల్లి అగ్రస్థానంలో ఉంటుంది. ఈ సీజన్‌లో దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం శరీరానికి చాలా మంచిది. దీనిలోని ఔషధ గుణాలు అనేక రకాల వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. అంతే కాదు ప్రతి రాత్రి రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల చెప్పలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాగే వ్యాధులు దగ్గరకు రావు. కాబట్టి వెల్లుల్లి తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

### వెల్లుల్లి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

వెల్లుల్లిలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో విటమిన్లు %బీ6, జ%, మాంగనీస్, సెలీనియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ప్రతి రాత్రి రెండు వెల్లుల్లి రెబ్బలు పచ్చిగా తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది వివిధ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడానికి సహాయపడుతుంది. రోజూ వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు, జుట్టు రాలడం సమస్య నుంచి బయటపడవచ్చు. వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది రక్త ప్రసరణను కూడా మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు ప్రతిరోజూ ఉదయం రెండు వెల్లుల్లి రెబ్బలను నమలడం మంచిది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. వెల్లుల్లి తినడం వల్ల జీర్ణవ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగుపడుతుంది. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను నివారిస్తుంది.బరువు తగ్గాలనుకునే వారు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో రెండు వెల్లుల్లి రెబ్బలు తినాలి. ఇది జీవక్రియను పెంచుతుంది. ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. తద్వారా, ఇది బరువును అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే సెలీనియం మంచి నిద్రకు సహాయపడుతుంది. వెల్లుల్లి రెబ్బలు కొలెస్ట్రాల్‌ను కరిగించి గుండెకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది. వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల కాలేయం శరీరం నుంచి విషాన్ని బయటకు పంపుతుంది. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వెల్లుల్లిలోని పోషకాలు నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తాయి. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# డయాబెటీస్ వచ్చే ముందు శరీరం ఇచ్చే ప్రారంభ సంకేతాలివే!







ఈ రోజుల్లో చాలా మంది డయాబెటీస్ బారిన పడుతున్నారు. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి కారణంగా, అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఇక రక్తంలో ( గ్లూకోజ్) చక్కర స్థాయి ఎక్కువ స్థాయిలో ఉన్నప్పుడు డయాబెటీస్ వస్తుంది. ఇది శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందువలన డయాబెటీస్ ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే తగు జాగ్రత్తలు తీసుకుంటే దీని వలన ఎలాంటి సమస్య ఉండదంట. ఇక దయాబెటీస్ వచ్చే ముందు శరీరం కొన్ని సంకేతాలను ఇస్తుందంట. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం

గతంలోకంటే, ప్రస్తుతం ఎక్కువగా ఆకలి, ఎప్పుడూ ఏదో ఒకటి తినాలనిపించే కోరిక డయాబెటిస్‌కు సంకేతం కావచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువగా ఉండటం వల్ల శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా తీసుకోలేకపోతంది. దీని వలన కణాలకు తగిన శక్తి లభించక నిరంతరం ఆకలి అవుతుందంట. డయాబెటీస్ వచ్చే ముందు కనిపించే ప్రాథమిక సంకేతం ఇది.

డయాబెటిస్ వచ్చే ప్రారంభంలో విపరీతమైన అలసట, నీరసం ఉంటుందంట. ఎందుకంటే శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా తీసుకోకపోవడం వలన శరీరంలో శక్తి నశిస్తుంది. దీని వలన చాలా వరకు అలసట, నీరసం, ఏ పని చేయలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయంట. అయితే మీకు ఉన్నట్లుండి, ఒక్కసారిగా తీవ్ర అలసటకు గురి అవుతే ఇది డయాబెటిస్ ప్రారంభ లక్షణమేనంట.

డయాబెటిస్ ఉన్న వారిలో రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. అందువలన వీరు చాలా త్వరగా ఇన్ఫెక్షన్స్ బారిన పడుతుంటారు. మరీ ముఖ్యంగా, జ్వరం, తరచుగా జలుబు, శ్వాసకోశ సమస్యలు లేదా మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు వంటి వస్తుంటాయి. ఇలాంటి సమస్యలు పదే పదే ఎదురవుతుంటే కూడా ఇది డయాబెటిస్ ప్రారంభ లక్షణమేనంట.

గాయం అయిన త్వరగా మానకపోవం, చిన్న గాయం అయినా సరే అది మానడానికి చాలా సమయం పట్టడం కూడా డయాబెటిస్ ప్రారంభ హెచ్చరిక నంట. ఎందుకంటే మధుమేహం ఉన్న వారిలో రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. అందువలన అది శరీరంలోని ఏ ప్రక్రియనైనాన రే త్వరగా పూర్తి చేయలేదంట. దీనికారణంగా గాయలు త్వరగా మానిపోవంట.

రక్తంలో అధిక మొత్తంలో చక్కర స్థాయిలు ఉన్నప్పుడు మూత్ర విసర్జనలో మార్పులు చోటు చేసుకుంటాయి. దయాబెటీస్ ఉన్న వారిలో మూత్ర విసర్జన అనేది పెరుగుతుందంట. ముఖ్యంగా రాత్రి సమయంలో ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేయాల్సి వస్తే వారు అలర్ట్ అవ్వాల్సిందే, ఇది డయాబెటిస్ ప్రారంభ సంకేతం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

# ఘనం.. పీవీ వనం



ఔషధ గుణాల అవిసె అవిసె చెట్టును ఇట్టే గుర్తుపట్టవచ్చు. ఇది మధ్యస్తంగా పెరిగే మొక్క. దీని పూలు తెలుపు, ఎరుపు రంగుల్లో ఎగిరే పిట్ట ఆకారాన్ని పోలి ఉంటాయి. కాయలు మునగకాయల్లా పొడుగ్గా ఉంటాయి. ఆకుల అమరిక, పూలు, కాయలు చూడగానే అవిసె చెట్టుని గుర్తించవచ్చు. అవిసె గింజలు నల్లగా, నువ్వుల ఆకారంలో, గట్టిగా ఉంటాయి. వీటిని ఆంగ్లంలో 'ఫ్లాక్స్ సీడ్స్' అంటారు. అవిసె గింజల పొడిని కూరల్లో వాడతారు. ఈ పొడికి ఎటువంటి రుచీ లేకపోయినా%ౌ% అనేక ఔషధ గుణాలు ఉండటం వల్ల వంటకాల్లో వాడతారు. అవిసె ఆకులను దంచి, రసం తీసి ఔషధంగా ఉపయోగిస్తారు. కడుపులో నులిపురుగుల బాధ నివారణకు ఇది దివ్యౌషధం. సైనసైటిస్ వల్ల కలిగే నొప్పిని ఈ ఆకు రసం తగ్గిస్తుంది. అవిసె పూల కషాయంతో రేచీకటిని నివారించవచ్చు. పశువుల మేతకు ఈ అవిసె చెట్టు ఆకులను వేయడం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉంటాయి. పల్లెల్లో ఎక్కడ చూసినా ఈ అవిసె చెట్లు విరివిగా కనిపిస్తాయి. ఈ మధ్య పట్టణాల్లో కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవిసె గింజల్లో పీచు పదార్థాలు అధిక మొత్తంలో ఉంటాయి. వీటిని కొలెస్ట్రాల్ తగ్గించే గింజలని కూడా పిలుస్తారు. వీటిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో మన ఆరోగ్యానికి హామీ లభిస్తుంది. అవిసె గింజలు శరీరంలోని గ్లూకోజ్‌ని అదుపులో ఉంచుతాయి. కేశ సౌందర్యాన్ని పెంపొందిస్తాయి. అవిసె గింజలను మానవులు వేల సంవత్సరాల నుంచి ఉపయోగిస్తున్నారని చరిత్ర ఆధారంగా తెలుస్తున్నది. జీవక్రియలను సరి చేయడంతోపాటు గుండె జబ్బులు, క్యాన్సర్ వ్యాధులను నిరోధించే శక్తి అవిసె గింజలకు ఉంది. రోజూ ఒక చెంచా అవిసె గింజలు బాగా నమిలి తినడం వల్ల అనేక రుగ్మతలకు చెక్ పెట్టవచ్చు. ఈ అవిసె గింజలను మొదటిసారి 'అమెరికా మార్కెట్'లో చూశాను. దానిమీద లేబుల్ చదివాను. హైదరాబాద్ రాగానే ఈ చెట్టుని చూసి నివ్వెరపోయాను. దీనిని అనేకసార్లు చూశాను. అన్నిచోట్లా అత్యంత సులభంగా పెరుగుతుంది. అందుకే ఔషధ మొక్కను గుర్తించడం గొప్ప కళ. మా పీవీ ఔషధ వనంలో పది అవిసె చెట్లు ఉన్నాయి. వాణిజ్యపరంగానూ ఈ చెట్లను పెంచవచ్చు.

## రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని తినండి.. మీకు ఎప్పటికీ అసలు హార్ట్ ఎటాక్ రాదు..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆరోగ్యకరమైన ఆహారాలను తింటున్నారు. వ్యాయామం కూడా చేస్తున్నారు. అయితే గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదు. దీంతో ఎన్ని వ్యాయామాలు చేసినా, పౌష్టికాహారం తీసుకున్నా కొందరు సడెన్ గా హార్ట్ ఎటాక్ బారిన పడుతున్నారు. ప్రాణాలను కోల్పోతున్నారు. కనుక గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ అందుకు తగిన ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యాన్ని రక్షించే ఆహారాలు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో ఓట్స్ చాలా ప్రధానమైనవని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని, ముఖ్యంగా గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని వారు సూచిస్తున్నారు.

### పోషకాలు అధికం..

ఓట్స్‌ను రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని ఉప్మాలా తయారు చేసి తినవచ్చు. లేదా పాలు కలిపి తినవచ్చు. ఓట్స్ ఎంతో రుచిగా ఉంటాయి. ఓట్స్‌తోపాటు పండ్లను కూడా కలిపి తినవచ్చు. 100 గ్రాముల ఓట్స్‌ను తింటే సుమారుగా 390 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 68 గ్రాములు, ఫైబర్ 11 గ్రాములు, ప్రోటీన్లు 17 గ్రాములు, కొవ్వులు 7 గ్రాములు లభిస్తాయి. ఓట్స్‌లో అనేక రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు బి1, బి3, బి5, బి6, బి9లతోపాటు విటమిన్ ఇ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. కనుక ఓట్స్‌ను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. శరీరానికి పోషణ లభిస్తుంది. ఓట్స్‌లో మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నిషియం, కాపర్, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శరీర మెటబాలిజం ప్రక్రియను మెరుగు పరుస్తాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేలా సహాయం చేస్తాయి.

### హార్ట్ ఎటాక్ రాకుండా..

ఓట్స్‌ను తినడం వల్ల వాటిల్లో ఉండే బీటా గ్లూకాన్ అనే సాల్యుబుల్ ఫైబర్ మన శరీరంలో ఉండే కొలెస్ట్రాల్‌కు అతుక్కుని దాన్ని బయటకు పంపిస్తుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఫలితంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ ఎంతగానో సహాయం చేస్తాయి. ఓట్స్‌ను తినడం వల్ల క్యాలరీలు అధికంగా లభిస్తాయి. కానీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కారణం వీటిల్లో ఉండే ఫైబర్ అని చెప్పవచ్చు. ఓట్స్‌ను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. అందువల్ల ఓట్స్‌ను తింటే షుగర్ లెవల్స్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

### జీర్ణ వ్యవస్థకు..

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి కూడా ఓట్స్ మేలు చేస్తాయి. ఇవి ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గుతుంది. ఇరిటబుల్ బౌల్ సింట్రోమ్ ఉన్నవారు ఓట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఓట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఓట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. ఓట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వాపులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. ఇలా ఓట్స్ ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల

విజేత



## రూ.30 వేల పెట్టుబడితో ఈ వ్యాపారం ప్రారంభిస్తే.. నెలకు రూ.50 వేల ఆదాయం మీ సొంతం!



వెర్మీ కంపోస్ట్ తయారీ తక్కువ పెట్టుబడితో వ్యవసాయానికి దగ్గరగా చేయగల లాభదాయక వ్యాపారం. ఆర్గానిక్ వ్యవసాయం పెరుగుతున్నందున దీనికి మంచి డిమాండ్ ఉంది. గోవు ఎరువు, వ్యర్థాలను వానపాములతో సహజ ఎరువుగా మార్చవచ్చు. రూ.30,000-రూ.60,000తో ప్రారంభించి నెలకు రూ.25,000-రూ.50,000 వరకు ఆదాయం పొందవచ్చు. డైరీ, కోళ్ల పెంపకం కాకుండా వ్యవసాయానికి దగ్గరగా తక్కువ పెట్టుబడితో ప్రారంభించగల మంచి వ్యాపారం వెర్మీ కంపోస్ట్ తయారీ. ఇది ఆర్గానిక్ వ్యవసాయం పెరుగుతున్న నేపథ్యంలో చాలా డిమాండ్ ఉన్న రంగం. గోవు ఎరువు, పంట అవశేషాలు, కూరగాయ వ్యర్థాలను ప్రత్యేక వానపాముల (ముతీప్త్రుశీతీఎం) సహాయంతో సహజ ఎరువుగా మార్చడాన్ని వెర్మీ కంపోస్టింగ్ అంటారు. రైతులు, నర్సరీలు, టెర్రస్ గార్డెనింగ్ చేసే వారు ఈ ఎరువును ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ఈ బిజినెస్ స్టార్ట్ చేయడానికి సుమారు రూ.30,000--రూ.60,000తో చిన్న స్థాయిలో ప్రారంభించవచ్చు. దీనికి షెడ్, బెడ్స్, ఎర్త్‌వార్మ్స్, నీటి సౌకర్యం ఉంటే సరిపోతుంది. ఇంటి వెనుకభాగంలో లేదా పొలం పక్కన ప్రారంభించవచ్చు. ఒక బెడ్ నుంచి 45--60 రోజుల్లో సుమారు 1 టన్ను వెర్మీ కంపోస్ట్ వస్తుంది. కిలోకు రూ.6--రూ.10 ధరకు అమ్మితే నెలకు రూ.25,000 నుంచి రూ.50,000 వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది. పరిమాణం పెంచితే లాభం మరింత పెరుగుతుంది. ఈ వ్యాపారం ప్రారంభించేందుకు తక్కువ పెట్టుబడి అవసరం అవుతుంది. తక్కువ రిస్క్, వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించుకోవచ్చు. పైగా ఎప్పటికీ ఉండే డిమాండ్ బిజినెస్. ఈ వ్యాపారానికి ప్రభుత్వ సబ్సిడీలు లభించే అవకాశం ఉంది. స్థానిక రైతులు, నర్సరీలు, ఆర్గానిక్ షాపులు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అమ్మకం చేయవచ్చు. మంచి ప్యాకింగ్, బ్రాండ్ పేరుతో అమ్మితే ధర ఎక్కువగా పొందవచ్చు.

## AI సమ్మిట్‌లో ముఖేష్ అంబానీ సంచలన ప్రకటన! ఏకంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి!




భారీ పెట్టుబడులతో రిలయన్స్-జియో ాూ× రంగంలో భారత్‌ను ముందుకు తీసుకెళ్తోంది. ముఖేష్ అంబానీ ప్రకటించినట్లుగా, వచ్చే ఏడేళ్లలో రూ.10 లక్షల కోట్లతో దేశంలో ాూ× విప్లవాన్ని తీసుకురావడమే లక్ష్యం. ాూ× శక్తి కొద్దిమంది చేతుల్లో కాకుండా ప్రతి పౌరుడికి చేరేలా చూడటమే జియో సంకల్పం.భారీ పెట్టుబడులతో ాూ× రంగంలో భారత్‌ను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రిలయన్స్-జియో కొత్త దిశగా అడుగులు వేస్తోంది. దేశంలో మొబైల్ డేటా విప్లవం తీసుకొచ్చినట్లే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురావాలని సంకల్పించామని ముకేశ్ అంబానీ వెల్లడించారు. ఇందుకోసం వచ్చే ఏడు సంవత్సరాల్లో భారీగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ఇండియా ాూ× ఇంప్యాక్ట్ సమ్మిట్‌లో మాట్లాడిన ఆయన ాూ× రంగంలో అసలైన ఉత్తమ దశ ఇంకా ముందుందని పేర్కొన్నారు. ఈ సాంకేతికత దేశాన్ని సుసంపన్న యుగంలోకి తీసుకెళ్లే శక్తి కలిగిందని చెప్పారు. శక్తి కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందా, లేక ప్రతి పౌరుడికి చేరుతుందా అన్నది కీలకం. దాన్ని ప్రజలందరికీ అందించేలా మేము పనిచేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్, జియో కలిసి ఈ పెట్టుబడులను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇది కేవలం వ్యాపార విస్తరణ కోసం కాదని, దేశ నిర్మాణానికి దోహదపడే దీర్ఘకాలిక ప్రణాళిక అని అంబానీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ యుగంలో భారత్‌ను జియో అనుసంధానం చేసినట్లే, ఇప్పుడు ఇంటెలిజెన్స్ యుగంలో కూడా కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ప్రతి పౌరుడు, ప్రతి రంగం ాూ× ప్రయోజనాలు

## వ్యాపారస్తులకు ఇక లాభాలే లాభాలు.. రాత్రంతా వ్యాపారాలు చేసుకునేలా సర్కార్ వెసులుబాటు..!




ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ మాసం మొదలైపోయింది. ప్రత్యేక ప్రార్థనలతో, ఉపవాసాలతో భక్తి ప్రవృత్తుల నడుమ రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు ముస్లింలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ముస్లింలు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ మాసం మొదలైపోయింది. ప్రత్యేక ప్రార్థనలతో, ఉపవాసాలతో భక్తి ప్రవృత్తుల నడుమ రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు ముస్లింలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ముస్లింలు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఎంతో నిష్ఠతో అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఇప్పటికే నగరాల్లో వ్యాపార, దుకాణ సముదాయాలు కిటకిటలాడుతూ కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో వ్యాపారస్తులు రాత్రంతా తమ వ్యాపారాలను నిర్వహించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. రంజాన్ పవిత్రమైన మాసం కావడంతో రాత్రంతా వ్యాపారాలు చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ క్రమంలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర సర్కార్ జారీ చేసింది. ప్రభుత్వ సానుకూల నిర్ణయం పట్ల వ్యాపారస్తులు, ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత పవిత్రమైన రంజాన్ మాసాన్ని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి మరింత ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశం తమకెంతో మేలు చేస్తుందని, ఈ నెలంతా పెద్దఎత్తున వ్యాపారం జరుగుతుందని, ఇది తమకు ఆర్థికంగా ఎంతో లాభాలు చేకూరుస్తుందని వ్యాపారస్తులు చెబుతున్నారు. కాగా, ప్రభుత్వ నిర్ణయం మేరకు పోలీసులు ముస్లింలకు, బడా వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు. రంజాన్ అంటేనే ముందుగా గుర్తొచ్చేది హలీమ్..! ఇది లేకుండా రంజాన్ మాసం పూర్తవదనేది హలీం ప్రియులు చెబుతున్న మాట. ఎంతో మంది హలీమ్ కోసం ఏడాదంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తుంటారు కూడా. ఈ క్రమంలో హలీమ్ వ్యాపారులకు పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. హలీమ్ వ్యాపారం చేసుకోండి.. అదే విధంగా రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులే చూసుకోవాలని సూచిస్తున్నారు. హలీమ్ ఏర్పాటు చేసే దుకాణ సముదాయాల వద్ద వచ్చిన కస్టమర్లకు నాణ్యతతో కూడిన హలీమ్‌ను అందించడంతో పాటు జనం పెద్దఎత్తున గుమిగూడకుండా చూడాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కాగా, 2026లో జీహెచ్ఎంసీ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాట్ల కోసం రాజకీయ నాయకులు సైతం ప్రణాళికలు చేసుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసాన్ని ఆనందంగా జరుపుకోవాలని.. అందుకు గాను తెలంగాణలోని ఆయా పార్టీలు సహకరించాలని తెలంగాణ పోలీస్ శాఖ కోరింది.

## IT రిటర్న్స్ ఆలస్యంగా వచ్చినా దానిపై వడ్డీ రాలేదా? ఎందుకో తెలుసుకోండి!




మీ ఐటీఆర్ రీఫండ్ ఆలస్యమై, దానిపై వడ్డీ రాకపోతే ఈ నియమాలు తెలుసుకోవడం ముఖ్యం. ఆలస్యమైన ఐటీఆర్ రీఫండ్‌పై నెలకు 0.5 శాతం వడ్డీ లభిస్తుంది, కానీ పన్ను రీఫండ్ 10 శాతం కంటే తక్కువ ఉంటే లేదా పన్ను చెల్లింపుదారుడి వైపు నుండి ఆలస్యం జరిగితే వడ్డీ లభించదు. వాపసును ఆలస్యంగా స్వీకరించి దానిపై వడ్డీ రాకపోతే కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ×= వాపసులకు సంబంధించి కొన్ని నియమాలు ఉన్నాయి, అవి ముందుగా తెలుసుకోవడం ముఖ్యం. ప్రతి పన్ను చెల్లింపుదారునికి ఆదాయపు పన్ను రిటర్న్ అంటే ఐటీఆర్ ఒక పెద్ద రిలీఫ్. చాలా మంది తమ ఐటీఆర్ రిటర్న్ పొందడంలో ఆలస్యం అవుతారు. అటువంటి పరిస్థితిలో పన్ను చెల్లింపుదారుడు రీఫండ్‌తో పాటు దానిపై వడ్డీని కూడా పొందుతాడు, కానీ తరచుగా ప్రజలు నాకు రీఫండ్ ఆలస్యంగా వచ్చిందని ఫిర్యాదు చేస్తారు కానీ నాకు దానిపై వడ్డీ రావడం లేదు. అటువంటి పరిస్థితిలో పన్ను చెల్లింపుదారులందరూ ఐటీఆర్ రిటర్న్‌పై వడ్డీ నియమాలన్నింటినీ తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**ఆలస్యమైన రిటర్న్.. వడ్డీ రూల్స్**

పన్ను చెల్లింపుదారుడు ఆలస్యంగా వచ్చిన ఐటీఆర్ రిటర్న్‌పై నెలకు 0.5 శాతం లేదా దానిలో కొంత భాగాన్ని వడ్డీ పొందుతారు. అసెస్‌మెంట్ సంవత్సరం ఏప్రిల్ 1 నుండి రిటర్న్ దాఖలు చేసే వరకు వడ్డీ ప్రారంభమవుతుంది. రిటర్న్ ఆలస్యంగా దాఖలు చేస్తే, రిటర్న్ దాఖలు చేసిన తేదీ నుండి రిటర్న్ దాఖలు చేసే వరకు మాత్రమే వడ్డీ చెల్లించబడుతుంది. సెక్షన్ 143(1) కింద అంచనా వేసిన పన్నులో ఐటీఆర్ రీఫండ్ మొత్తం 10 శాతం కంటే తక్కువగా ఉంటే వడ్డీ రాదు. సెక్షన్ 139(1) తర్వాత ఐటీఆర్ రిటర్న్ దాఖలు చేస్తే, వాపసు అందే వరకు వడ్డీ చెల్లిస్తారు. పన్ను చెల్లింపుదారుడు ×= రిటర్న్ ప్రక్రియను ఆలస్యం చేస్తే, అటువంటి పరిస్థితిలో కూడా వడ్డీ రాదు.

ఐటీఆర్ రిటర్న్‌పై తక్కువ వడ్డీ వస్తే ఏమి చేయాలి?

మీ ఐటీఆర్ రిటర్న్ ఆలస్యంగా వచ్చి వడ్డీ కూడా తక్కువగా ఉంటే, మీరు దాని కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని కోసం ముందుగా ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇచ్చిన ఇమెయిల్, మొబైల్ నంబర్‌ను తనిఖీ చేయండి. డిపార్ట్‌మెంట్ ఇప్పటివరకు ఏదైనా సమాచారం పంపిందో లేదో తనిఖీ చేయండి. సెక్షన్ 143 (1) కింద నోటీసు జారీ చేస్తారు. ఇది పన్ను చెల్లింపుదారు, డిపార్ట్‌మెంట్ చేసిన లెక్కలను చూపుతుంది. తేడా ఉంటే, వడ్డీ తక్కువగా ఉంటే, పన్ను చెల్లింపుదారుడు రిటర్న్‌పై అదనపు వడ్డీని చెల్లించడానికి ఙూజ (సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్)తో దిద్దుబాటు దరఖాస్తును దాఖలు చేయవచ్చు.

## ఈ 10 రకాల ఆదాయాలపై పన్ను ఉండదని తెలుసా? ఒక్క పైసా కూడా ప్రభుత్వానికి పోదు!

ఉద్యోగులు, స్వయం ఉపాధిదారులు ప్రతి ఆర్థిక సంవత్సరం దాఖలు చేసి పన్నులు చెల్లించాలి. అయితే, ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం కొన్ని ఆదాయాలకు మినహాయింపు ఉంది. వ్యవసాయ ఆదాయం, గ్రాఖీ, జూఖీ విత్‌డ్రాలు, జీవిత బీమా మెచ్యూరిటీ, స్కాలర్‌షిప్‌లు వంటి 10 పన్ను రహిత ఆదాయ వనరుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఉద్యోగి అయినా లేదా స్వయం ఉపాధి పొందుతున్నా వారు ప్రతి ఆర్థిక సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసి పన్నులు చెల్లించాలి. అయితే ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం.. కొన్ని రకాల ఆదాయాలు పన్ను నుండి మినహాయింపు ఉంది. అటువంటి 10 పన్ను రహిత ఆదాయ వనరులు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. వ్యవసాయ ఆదాయం పూర్తిగా పన్ను రహితం, గరిష్ట పరిమితి లేదు. అయితే వ్యవసాయ ఆదాయం రూ.5,000 మించితే, మొత్తం ఆదాయం ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించి ఉంటే, దానిని పన్ను రేటును నిర్ణయించడంలో చేర్చవచ్చు.

**వ్యవసాయ ఆదాయం**

వ్యవసాయ ఆదాయం పూర్తిగా పన్ను రహితం, గరిష్ట పరిమితి లేదు. అయితే వ్యవసాయ ఆదాయం రూ.5,000 మించితే, మొత్తం ఆదాయం ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించి ఉంటే, దానిని పన్ను రేటును నిర్ణయించడంలో చేర్చవచ్చు.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (PPF)**

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడులు సెక్షన్ 80జ కింద మినహాయింపుకు అర్హులు. వడ్డీ, మెచ్యూరిటీ ఆదాయం పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది.

**EPF విత్‌డ్రా**

ఐదు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు నిరంతర ఉద్యోగం తర్వాత ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ నుండి ఉపసంహరణలు పన్ను రహితంగా ఉంటాయి. ఇందులో ఉద్యోగి, యజమాని విరాళాలు, వడ్డీ ఉంటాయి.

**జీవిత బీమా మెచ్యూరిటీ మొత్తం**

జీవిత బీమా పాలసీ మెచ్యూరిటీ లేదా మరణ ప్రయోజనం పన్ను విధించబడదు, అయితే ప్రీమియం నిర్దేశించిన పరిమితిని మించకూడదు (సాధారణంగా హామీ ఇచ్చిన మొత్తంలో 10 శాతం).

**స్కాలర్‌షిప్**

చదువుల కోసం లభించే స్కాలర్‌షిప్ 100 శాతం పన్ను రహితం.

**బహుమతి**

తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి, తోబుట్టువులు వంటి దగ్గరి బంధువుల నుండి వచ్చే బహుమతులకు పన్ను రహితం. బంధువులు కాని వారి నుండి వచ్చే బహుమతులకు రూ.50,000 వరకు పన్ను రహితం, కానీ అంతకంటే ఎక్కువ మొత్తం ఉంటే పన్ను విధించబడుతుంది.

**వీలునామా ద్వారా వారసత్వంగా వచ్చిన ఆస్తి**




వారసత్వంగా వచ్చిన లేదా వారసత్వంగా వచ్చిన ఆస్తిపై పన్ను విధించబడదు, కానీ దాని నుండి వచ్చే ఏదైనా ఆదాయం (వడ్డీ లేదా డివిడెండ్ వంటివి) పన్ను విధించబడుతుంది.

**సుకన్య సమృద్ధి యోజన**

సుకన్య సమృద్ధి యోజనలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం -- ఈ మూడింటికీ పన్ను ఉండదు.

**పన్ను రహిత బాండ్లు**

ప్రభుత్వ సంస్థలు జారీ చేసే పన్ను రహిత బాండ్ల నుండి వచ్చే వడ్డీ పన్ను రహితంగా ఉంటుంది.

**గ్రాట్యుటీ**

ప్రభుత్వ ఉద్యోగులు పొందే గ్రాట్యుటీ పూర్తిగా పన్ను రహితం. నిబంధనల ప్రకారం.. ప్రైవేట్ ఉద్యోగులకు రూ.20 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది.

## భవిష్యత్ ఆ రంగానిదే.. గ్లోబల్ మార్కెట్‌లో కీలకం కాబోతున్న భారతదేశం: జి. కిషన్ రెడ్డి




భవిష్యత్ అవసరాలు, క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు.. క్రిటికల్ మినరల్స్ చాలా కీలకం. భారతదేశంతోపాటు యావత్ ప్రపంచం ఇవాళ క్రిటికల్ మినరల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిటికల్ మినరల్ రంగంలో భారతదేశ కీలకంగా మారబోతుందని ఆయన తెలిపారు. భవిష్యత్ అవసరాలు, క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు.. క్రిటికల్ మినరల్స్ చాలా కీలకం. భారతదేశంతోపాటు యావత్ ప్రపంచం ఇవాళ క్రిటికల్ మినరల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిటికల్ మినరల్ రంగంలో భారతదేశ కీలకంగా మారబోతుందని ఆయన తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎనర్జీ ట్రాన్సిషన్, గ్రీన్ డెవలప్‌మెంట్, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలకు కీలకమైన ఖనిజాలు అత్యంత కీలకమన్నారు. సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, మెడికల్ ఇమేజింగ్, న్యూక్లియర్ ఎనర్జీ వంటి వివిధ రంగాల్లో.. లిథియం, కోబాల్ట్, నికెల్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కాపర్ వంటి క్రిటికల్ మినరల్స్ చాలా అవసరం. భారత్ మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచ భవిష్యత్తు ఈ మినరల్స్‌పై ఆధారపడి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ తన అవసరాలకు 95% క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటుందన్నారు ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ వాల్యూ చైన్ కొన్ని దేశాల్లోనే కేంద్రీకృతమై ఉందన్నారు కేంద్రమంత్రి. కొన్ని దేశాలు ఉద్దేశపూర్వకంగా వీటిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకోవాలని చూస్తున్నాయి. దీంతో క్రిటికల్ మినరల్స్ అనేది ఒక కీలకమైన జియోపొలిటికల్ అంశంగా మారిందన్నారు. ఇది భారతదేశానికి కూడా ఒక సవాలుగా మారింది. అయితే ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో క్రిటికల్ మినరల్స్ కొరతను అధిగమిస్తున్నామన్నారు. ప్రపంచ క్రిటికల్ మినరల్ రంగంలో భారతదేశంలో ఓమైనా, ఆకర్షణీయమైన గమ్యస్థానంగా ఎదిగేందుకు ఇదే సరైన సమయం అన్నారు. ప్రధాని మోదీ విధానాలు, సమగ్ర చర్యలకు సరైన బాటలు వేస్తోందన్నారు. ఈ రంగంలో అందరు భాగస్వామ్య పక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం క్రిటికల్ మినరల్స్ విషయంలో మిషన్ మోడ్‌లో పనులు మొదలుపెట్టింది. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ అనేది ఈ దిశలో తీసుకున్న కీలకమైన అడుగు అని కేంద్ర మంత్రి తెలిపారు. అన్వేషణ నుండి వెలికితీత, ప్రాసెసింగ్, రిఫైనింగ్, రీసైక్లింగ్, పరిశోధన, విదేశాల్లోని క్రిటికల్ మినరల్ ఆస్తులను దక్కించుకోవడం వరకు మొత్తం సరఫరా గొలుసును బలపరచడమే ప్రస్తుతం భారత్ ముందున్న లక్ష్యమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దీనికితోడు దేశీయంగా క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తిని పెంచడంపైనా దృష్టిసారించామన్నారు. 2014 కి ముందు దేశంలో 1,400 ఎక్స్‌ప్లోరేషన్ ప్రాజెక్టులు మాత్రమే ఉండేవి. ఈరోజు ఆ సంఖ్య 4,000 దాటిందన్నారు. దీనికితోడు ఎక్స్‌ప్లోరేషన్ ను మరో అడుగుముందుకు తీసుకెళ్లేందుకు.. 41 నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలు 100% నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ నిధుల ద్వారా ప్రోత్సాహాన్ని అందజేస్తుంది. 200కి పైగా ప్రాజెక్టులు ఆర్థికంగా సహకారాన్ని అందించాం. ఎక్స్‌ప్లోరేషన్ రిస్క్ తగ్గించడానికి అదనపు రాయితీలు కూడా అందిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. డొమెస్టిక్ ప్రాసెసింగ్, రిఫైనింగ్ కెపాసిటీ పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించామని, భారత్ రా మెటీరియల్ ఎగుమతిదారుగా కాకుండా వాల్యూ క్రియేటర్‌గా మారాలనేది మోదీ సర్కార్ ఉద్దేశమన్నారు. అందుకే.. 24 క్రిటికల్ మినరల్స్‌పై ఎగుమతి సుంకం మినహాయింపు ఇచ్చామన్నారు. 2026 -- 27 బడ్జెట్‌లో క్యాపిటల్ గూడ్స్‌పై కస్టమ్స్ డ్యూటీ కూడా మినహాయింపు ఇచ్చాం. ఇది కూడా కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునే దిశలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతే కాకుండా.. ఒడిషా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో రారే ఎర్త్ కారిడార్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని కిషన్ రెడ్డి తెలిపారు. దీనికి అవసరమైన రేర్ ఎర్త్ శాశ్వత అయస్కాంతాల కోసం రూ. 7,280 కోట్ల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం ప్రారంభించామన్నారు. విద్యుత్ వాహనాలు, రెన్యూవబుల్ ఎనర్జీ, రక్షణ రంగాలకు తోడ్పాటు అందించడం లక్ష్యంగా కార్యక్రమ ప్రణాళిక ఉంటుందన్నారు. క్రిటికల్ మినరల్స్ విషయంలో విదేశాలతో ఒప్పందాలు చేసుకోవడంలో చాలా చురుకుగా ముందుకెళ్తున్నామన్నారు. అర్జెంటీనాలో లిథియం గనిని తీసుకున్నాం. త్వరలో అక్కడ పనులు ప్రారంభించబోతున్నాం. కెనడాతో మాట్లాడుతున్నాం. రెండ్రోజుల క్రితం ఫ్రాన్స్ గనుల శాఖ మంత్రితో సమావేశమై కీలకమైన విషయాలు చర్చించానని కేంద్ర మంత్రి వివరించారు. క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తి, విదేశాల నుంచి సేకరించడంతోపాటు.. దేశీయంగా ఉన్న ఈ-వేస్ట్ రీసైక్లింగ్ కూడా ఉపయోగించుకుంటున్నామన్నారు. అందుకే.. మైన్ టైలింగ్స్, మైన్ వేస్ట్ నుండి క్రిటికల్ మినరల్స్ సేకరించేందుకు విధానపరమైన మద్దతును అందజేస్తామన్నారు. వ్యర్థాలనుంచి సంపద సృష్టి జరగాలనే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పరిశోధన, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి కోసం భారతదేశంలోని 7 ప్రతిష్టాత్మక సంస్థలను ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ దిశగా కృషిచేస్తున్న స్టార్టప్‌లు, మీవీజులు, ల్యాబ్‌లు కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. ాూ× ఆధారిత పరిష్కారాల అభివృద్ధి కూడా జరుగుతోంది. అంతేకాకుండా.. మొన్నటి జనవరిలో కోకింగ్ కోల్ ను కూడా.. క్రిటికల్ మినరల్స్ జాబితాలో చేర్చామని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. వీణ చట్టం 2025లో చేసిన సవరణలతో విదేశీ ఎక్స్‌ప్లోరేషన్ , మైనింగ్ ప్రాజెక్టులో చురుకుగా పాల్గొంటోంది. చీవీజు పరిధిని విస్తరించి చీవీణజుగా మార్చి విదేశాల్లో చేపట్టనున్న క్రిటికల్ మినరల్ ప్రాజెక్టులు కూడా సంపూర్ణమైన మద్దతును అందిస్తున్నాయి. ఇలాంటి ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 612 మినరల్ బ్లాక్‌లు విజయవంతంగా వేలం వేయడం.. మేం తీసుకొస్తున్న సంస్కరణలకు ఒక ఉదాహరణ మాత్రమే. పర్యావరణ మంత్రిత్వ శాఖతో కలిసి బోర్‌హోల్ పరిమితిని పెంచడం, క్రిటికల్ మినలర్స్ ప్రాజెక్టులకు పబ్లిక్ హియరింగ్ నుండి మినహాయింపు కల్పించడం, గనుల విస్తరణ సరళీకరించడం, కాంపెన్సేటరీ అటవీ పెంపకం విధానాలను సులభతరం వంటి చర్యలు అనేక చర్యలు తీసుకున్నాం. దీని కారణంగా క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలు కనిపిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాలు కూడా అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నాయని మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. అస్సాం 9 నెలల్లోనే వేలం నిర్వహించడం గ్రీన్‌ఫీల్డ్ మైన్ బ్లాక్స్‌లో ఉత్పత్తి ప్రారంభించింది. గుజరాత్ ప్రీ-ఎంబెడెడ్ క్లియరెన్స్‌తో వేగవంతమైన నోటీస్ ఇన్వైటింగ్ టెండర్ (చీ×ు) జారీ చేసింది. ఒడిషా 4 నెలల్లో 3 బ్రౌన్‌ఫీల్డ్ బ్లాక్‌లలో పనులను ప్రారంభించింది. రాజస్థాన్ ఈ ఒక్క ఏడాదిలోనే.. 26 బ్లాక్స్ ను వేలం వేసింది. ఇది వివిధ ప్రభుత్వ విభాగాల సంపూర్ణ సహకారం, సహకారంతోనే సాధ్యమైందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం.. విధానపరమైన మద్దతు అందిస్తోంది, బడ్జెట్ విషయంలో చింతలేదు. వ్యవస్థాపతకమైన ఫ్రేమ్‌వర్క్ సిద్ధంగా ఉంది. అవసరమైన ప్రోత్సాహకాలు అందుతున్నాయి. అంతర్జాతీయంగా ఉన్న ఉత్తమ పద్ధతులను స్వీకరించి వాటిని అమలు చేయాల్సిన విషయంలో భారత మైనింగ్ పరిశ్రమ ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఎక్స్‌ప్లోరేషన్‌లో పెట్టుబడులు పెంచడం, అత్యాధునిక సాంకేతికతతో పరిష్కారాలను కనుగొనడం, ప్రాసెసింగ్-రిఫైనింగ్ ప్రాజెక్ట్ అభివృద్ధి చేయడం వంటిది. వాటిపై పరిశ్రమ దృష్టి సారించాలి.

# అల్లు అర్జున్ ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్-ఉపాసన



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చాలా నెలల తర్వాత ఒకే ఫ్రేమ్‌లో మెరిశారు. అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా బన్నీ ఏర్పాటు చేసిన ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్ ఉపాసన దంపతులు సందడి చేశారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ - నయనికలతో బన్నీ - చెర్రీ కలిసి దిగిన ఓ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ 'మెగా - అల్లు' కలయిక అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.అల్లువారబ్బాయి శిరీష్ మరికొన్ని రోజుల్లో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేయసి నయనికతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికే అల్లు ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైపోయింది. ఇటీవల అల్లు సోదరులు దుబాయ్ లో గ్రాండ్ గా పార్టీ నిర్వహించారు. హైదరాబాద్ లోని అల్లు వారి నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తమ్ముడు వివాహం సందర్భంగా అల్లు అర్జున్ తాజాగా ఓ ప్రైవేట్ పార్టీ ఏర్పాటు చేయగా.. దానికి రామ్ చరణ్ హాజరవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. మరికొన్ని రోజుల్లో అల్లు శిరీష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న నేపథ్యంలో, అల్లు అర్జున్ తన ఫామ్ హౌస్ లో శుక్రవారం రాత్రి గ్రాండ్ ప్రీవెడ్డింగ్ పార్టీ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఇండస్ట్రీలోని అత్యంత సన్నిహితులు ఈ పార్టీకి అటెండ్ అయ్యారని తెలుస్తోంది. ఈ వేడుకకు రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్, రామ్ చరణ్ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడమే కాకుండా, కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ - నయనికలతో అల్లు అర్జున్ - స్నేహా రెడ్డి, రామ్ చరణ్ - ఉపాసన దంపతులు కలిసి ఫోటో దిగారు. ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో అల్లు - మెగా ఫ్యామిలీ మెంబెర్స్ బ్లాక్ డ్రెస్సుల్లో మెరిశారు. దీక్షలో ఉన్న చరణ్.. చెప్పులు లేకుండా సింపుల్ గా నిలబడి ఉన్నారు. మిగతా వారు మాత్రం మోడరన్ డ్రెస్సుల్లో కనిపిస్తున్నారు. ఈ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. చాలా కాలం తర్వాత బన్నీ - చెర్రీ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'మెగా' �& 'అల్లు' కుటుంబాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. గత కొంతకాలంగా ఈ రెండు కుటుంబాల మధ్య దూరం పెరిగిందని, ముఖ్యంగా రామ్ చరణ్ - అల్లు అర్జున్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి. అయితే సందర్భం వచ్చినప్పుడల్లా ఇరు వర్గాలు ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ వస్తున్నారు. అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ కి మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైంది. ఇటీవల చరణ్ - ఉపాసన దంపతులకు కవలలు పుడితే, వారికి బన్నీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడు బన్నీ ఏర్పాటు చేసిన పార్టీలో చెర్రీ - ఉపాసనలు సందడి చేశారు.

## ఆ పరిస్థితులే ఇప్పుడు సహాయపడ్డాయి

గతేడాది 'ఆంఖోన్ కీ గుస్తాఖియాన్' చిత్రంతో తొలిసారి తెరపై మెరిసింది సంజయ్ కపూర్ కుమార్తె, కథానాయిక శనయా కపూర్. దీని కన్నా ముందు ధర్మ ప్రొడక్షన్స్ రూపొందించిన 'బేధడక్'తో వెండితెరపై అడుగుపెట్టాల్సిన ఆమె.. కొన్ని కారణాలతో తన తొలి చిత్రం వాయిదా పడింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శనయా.. మొదటి ప్రాజెక్ట్ ఆగిపోవడం గురించి మాట్లాడుతూ.. అది తనపై ఎలాంటి ప్రభావం చూపలేదని అంటోంది. "ప్రతిదీ ఒక కారణం వల్లే జరుగుతుంది. ఇప్పుడు నేను వెనక్కి తిరిగి చూసుకుంటే ఆ అనుభవం నాకు సంతోషంగా ఉంది. ఆ పరిస్థితులే ఈ రోజు నన్ను నటిగా తీర్చిదిద్దుకోవడంలో సహాయపడ్డాయి. సినిమా వాయిదా పడటం, కొన్ని ప్రాజెక్టులు చిత్రీకరణ పూర్తయ్యి.. విడుదల కాకపోవడం లాంటి అంశాలు నాకెన్నో విషయాల్ని నేర్పాయి. మా నాన్న ఎప్పుడూ పరిస్థితుల కన్నా నా కళపై దృష్టి పెట్టమని ప్రోత్సహించేవారు. కెమెరా ముందు నటించే అవకాశం రాకపోతే.. ఒక సన్నివేశాన్ని ఎంచుకొని ప్రేక్షకుల ముందు ప్రదర్శించాలని చెప్పేవారు. కొన్ని విషయాలు నియంత్రణకు మించినవని, వాటి గురించి బాధపడటంలో అర్థం లేదని సలహా ఇచ్చారు. ఆయన సలహాలే పాటిస్తున్నా"అని చెప్పుకొచ్చింది శనయా.






## రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా

తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. "కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు" అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆగిపోవాలని ఆమె స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టే భావించాలి.



## ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కాయదు లోహర్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయల బట్జెట్ అయ్యింది. ఇక ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ విషయాన్ని పరిశీలిస్తే.. నైజాం థియేట్రికల్ రైట్స్ 4 కోట్ల రూపాయలు, సీడెడ్ థియేట్రికల్ రైట్స్ 1.25 కోట్ల రూపాయలు, ఆంధ్రా థియేట్రికల్ రైట్స్ 5 కోట్ల రూపాయలు చొప్పున తెలుగు రాష్ట్రాల్లో 10.25 కోట్ల రూపాయల బిజినెస్ చేసింది ఫంకీ. కర్ణాటక ం రెస్టాఫ్ ఇండియా థియేట్రికల్ రైట్స్ 75 లక్షల రూపాయలు, ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్‌ను మోక్షా మూవీస్ 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. దాంతో వరల్డ్ వైడ్‌గా ఫంకీ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ 13 కోట్ల రూపాయల మేర చేసింది. విశ్వక్‌సేన్ మూవీ లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 14 కోట్ల రూపాయల షేర్, 28 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

## ప్రేమలో పడాలనిపించింది!



అందరూ తనను యాక్షన్ కథానాయకుడిగానే చూసినా... తనకి ప్రేమకథలన్నా ఎంతో ఇష్టమన్నారు అగ్ర కథానాయకుడు ప్రభాస్. ఇటీవల విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా చూసినప్పుడు ప్రేమలో పడాలనిపించిందని చెప్పారు. సంతోష్ శోభన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఆ చిత్రబృందంతో కలిసి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు ప్రభాస్. ఈ సందర్భంగా పలు ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించారు. ప్రేమకథల్లో తనకి 'గీతాంజలి' సినిమా అంటే ఎంతో ఇష్టమని, తరచూ చూస్తుంటానని చెప్పారు. 'గీతాంజలి', 'ఏమాయ చేసావె' సినిమాలు చూసినప్పుడు ప్రేమలో పడాలనిపించినట్టే, 'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడూ అదే అనుభూతి కలిగిందని చెప్పారు ప్రభాస్. తన ఆహారపు అలవాట్లు, ఇతర రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టడం గురించి ఈ ఇంటర్వ్యూలో చర్చకొచ్చింది. సంతోశ్ శోభన్ అడిగిన ఓ ప్రశ్నకు ప్రభాస్ స్పందిస్తూ... 'ఆదిపురుష్' సినిమా సెట్‌లో జరిగిన ఓ ఆసక్తికరమైన సంఘటన గురించి చెప్పుకొచ్చారు. "ముంబయిలో చిత్రీకరణ జరుగుతున్నప్పుడు చెన్నై వంటకాల్ని తెప్పిస్తానని చెప్పా. సెట్‌లో అందరూ స్థానికంగానే తమిళ వంటకాల్ని తయారు చేయించి తెప్పిస్తున్నానేమో అనుకున్నారు. నేను చెన్నైలోనే తయారు చేయించి, ఫ్లైట్‌లో ఆహారాన్ని తెప్పిస్తున్నట్టు తెలుసుకుని అందరూ ఆశ్చర్యంగా చూశార"ని చెప్పారు ప్రభాస్.

## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రీయ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జీత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.



## అక్షయ్ భూత్‌బంగ్లాలో.. మిథిల

గ్లామర్‌కు నటనను జోడించి ఆకట్టుకునే హీరోయిన్ మిథిలా పాల్కర్. విష్వక్ సేన్ సరసన 'ఓరి దేవుడా' చిత్రం అనంతరం.. మూడేళ్ల విరామం తర్వాత ఆమె తెలుగులో నటిస్తున్న సిరీస్ 'సూపర్ సుబ్బు'. సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన ఈ సిరీస్‌తో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే తెలుగు ప్రేక్షకుల్ని పలకరించనుంది. తాజాగా ఆమె.. తాను నటించిన 'భూత్ బంగ్లా'లో నటించినట్లు వెల్లడించారు బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్. ఈ సినిమా ప్రచారపర్వంలో భాగంగా అక్షయ్‌కి సంబంధించిన ఓ షోలో పాల్గొంది మిథిల. ఈ సందర్భంగా ఈ సినిమాలో ఆమె పాత్రను పరిచయం చేస్తూ అక్షయ్.. "మిథిల సోషల్ మీడియా ద్వారా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, ఇప్పుడు ఎన్నో చిత్రాలలో నటిస్తోంది. త్వరలో ఆమె నాకు బాగా తెలిసిన ఓ నటుడితో కలిసి నటించబోతుంది. అతనెవరో కాదు.. నేనే"అంటూ ప్రేక్షకులలో నవ్వులు పూయిస్తూ ఈ విషయాన్ని పంచుకున్నారు. అంతేకాదు ఆమె అద్భుతమైన నటి అని.. ఈ సినిమాలో తన సోదరి పాత్రలో కనిపించనుందని అన్నారు. దర్శకుడు ప్రియదర్శన్ తెరకెక్కిస్తున్న ఈ



చిత్రంలో ఇప్పటి వరకూ టబు, వామికా గబ్బి, రాజ్‌పాల్ యాదవ్ నటిస్తున్నట్లే ప్రకటించింది చిత్రబృందం.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com